# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

- ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న 39 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ప్రభాతవార్త: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 26- కరీంనగర్ నియోజకవర్గం సెగ్మెంట్‌లోని 39 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదయినందున ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ ఆదేశాల మేరకు అట్టి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఫిబ్రవరి 29 వరకు ప్రత్యేక స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.

2లో...



## నేడు దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్

- సింగరేణిలో సార్వత్రిక సమ్మె డౌటే
- కార్మిక సంఘాలలో మిశ్రమ స్పందన
- మూడు జాతీయ సంఘాలు సమ్మెకు దూరం
- సమ్మెకు దూరంగా ఉండాలని యాజమాన్యం పిలుపు
- సమ్మె జరిగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

2 లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: నేడు దేశ వ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్ పేరుతో విపక్షాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా సింగరేణి సంస్థలో కూడా నాలుగు జాతీయ కార్మిక సంఘాలు ఇతర విప్లవ ట్రేడ్ యూనియన్లు కూడా సమ్మె నోటీసులు ఇచ్చాయి. నేడు సార్వత్రిక సమ్మె చేయాలని దేశ వ్యాప్తంగా ఇచ్చిన ఐదు కార్మిక సంఘాలలో బిఎంఎస్ మినహా, మిగతా కార్మిక సంఘాలన్నీ సమ్మెకు సన్నద్ధమైనట్లు మొదలు ప్రకటించినప్పటికీ తీరా సమయానికి కేవలం సిఐటియు, హెచ్ఎంఎస్ రెండు కార్మిక సంఘాలు మాత్రమే సమ్మెకు సన్నద్ధమవుతున్నాయి.



## సమ్మక్క జాతర పేరుతో గుడుంబా బెల్లం నిల్వలు

### మంథనిలో టన్నుల కొద్ది బెల్లం దిగుమతులు కరువైన అధికారుల నిఘా

2 లో..

మంథని - ప్రభాతవార్త: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపేరుతో మంథని ప్రాంతంలో టన్నుల కొద్ది గుడుంబా బెల్లం దిగుమతులు జరుగుతున్నాయి. జాతర సమయంలో జరిగే బెల్లం విక్రయాల మాటున అక్రమార్కులు గుడుంబా తయారికి ఉపయోగించే బెల్లం నిల్వలను పెట్టుకుంటున్నారు. జాతరకు ఉపయోగించే బెల్లం (బంగారం) విక్రయాలపైన దుకాణాల యజమానులు రిజిస్ట్రర్ రాయాల్సి ఉంటుంది. కాని మంథని ప్రాంతంలో బెల్లం లారీల లోడ్లు నిరంతరం వస్తు గోదాంలో నిల్వలు చేసుకుంటున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముగిసిన ప్రజాహిత యాత్ర

2లో...




సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ చేపట్టిన తొలిదశ ప్రజాహిత యాత్ర ముగిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు రోజుల పాటు ప్రజాహిత యాత్ర కొనసాగింది.

- ఆరు రోజులు.. 13 మండలాలు.. 81 గ్రామాల్లో సాగిన పర్యటన
- యాత్రలో కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను ప్రకటించిన బండి సంజయ్

## ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

2 లో..



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేడు దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్

మొదటి పేజి తరువాయి..

సింగరేణి సంస్థలో ఇటీవల గుర్తింపు యూనియన్‌గా గెలుపొందిన ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, మెజారిటీ డివిజన్లలో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందిన ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ సమ్మెను చెప్పకనే చెప్పినట్లుగా సమ్మె నుంచి జారుకుంటుంది. ఐఎన్‌టియుసి యూనియన్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా డిమాండ్ చేస్తూనే సింగరేణి సంస్థలో మాత్రం అన్ని ఏరియాల్లోని బొగ్గు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో కార్మికులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ ప్రకటించారు. అలాగే దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్మిక చట్టాలను కార్మిక పోరాటాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన నిరసన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా రూపొందించడాన్ని ఐఎన్‌టియుసి వ్యతిరేకిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాగా ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య కూడా సమ్మెపై స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా సమ్మెలో పాల్గొనాలని ఎఐటియుసి ప్రచారం చేస్తూనే సింగరేణిలో మాత్రం ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తుంది. అలాగే సింగరేణిలో గడిచిన పది సంవత్సరాలుగా గుర్తింపు యూనియన్‌గా ఉన్న టిబిజికెఎస్ కూడా ఈ సమ్మెపై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం గమనార్హం. ఈ రోజు జరుగబోయే సార్వత్రిక సమ్మెకు కేవలం సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.



అలాగే ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు నాయకులు కట్ట విశ్వనాథ్, ఈ.నరేష్, ఐ.కృష్ణ, తోకల రమేష్ కూడా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల్లో బలమైన యూనియన్లుగా నిలిచిన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సమ్మె నుంచి దూరంగా ఉన్నట్లు అనధికారికంగా ప్రకటించడంతో సమ్మె జరిగే అవకాశాలు కనిపించడం లేదు. అలాగే సింగరేణి యాజమాన్యం కూడా సంస్థ భవిష్యత్ దృష్ట్యా సింగరేణి కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా సింగరేణి సమ్మె వాతావరణం కనిపించకపోవడంతో కార్మికుల్లో చర్చనీయాంశం అయ్యింది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముగిసిన ప్రజాహిత యాత్ర

మొదటి పేజి తరువాయి..





కొండగట్టు అంజన్న సన్నిధిలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి వద్ద ప్రారంబించిన ప్రజాహిత యాత్ర గురువారం మద్యాహ్నం సిరిసిల్ల అగ్రహారంలో ముగిసింది. సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో ప్రజాహిత యాత్ర కొనసాగింది. మొత్తం జిల్లాలో 81 గ్రామాల్లో ప్రజాహిత యాత్ర విజయవంతంగా ముగించినట్లు బండి సంజయ్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే మండలాల్లోను ప్రజాహిత యాత్రను బండి సంజయ్ పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాకు చేసిని అభివృద్ధిని వెచ్చించిన నిధులను పూర్తి వివరాలతో ప్రజల ముందు వివరించారు. ఆయా గ్రామాల్లోను వీటికి సంబందించిన నిధుల పోస్టర్‌లను అంటించారు.

ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలుపుతూ మరోసారి తనను ఎంపిగా గెలిపించాలని ప్రజలను కోరారు. పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి వేసినట్లేనని తిరిగి మోడిని ప్రధానిని చేద్దామని పిలుపునిచ్చారు. యాత్రలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, కృష్ణా నీటి వాటాల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఎండగట్టారు. ప్రజాదనాన్ని వృథా చేసిన కెసిఆర్ సహ బాద్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదంటూ ప్రశ్నించారు. సిరిసిల్ల పట్టణంలో బండి సంజయ్ అంబేద్కర్, గాంధీ, నేతన్న, కొండా లక్ష్మన్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. గాంధీచౌక్, అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్, చంద్రంపేటల మీదుగా నడుచుకుంటూ అగ్రహారం వరకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అద్యక్షులు నాగుల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, నాయకులు బర్కం లక్ష్మీ నవీన్ యాదవ్, అల్లాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

మొదటి పేజి తరువాయి..



గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్ఆర్ఎస్‌పి కాలువలను సందర్శించి, సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా జూలపల్లి మండలం కుమ్మరి మద్దికుంట వద్ద గల డీ83 కాల్వ ఎస్కేప్, ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డి 83 కాల్వ, హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్, చొప్పదండిలోని రేవల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలోమీటర్ల వద్ద డి83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర, ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ నీటి పారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సమ్మక్క జాతర పేరుతో గుడుంబా బెల్లం నిల్వలు

మొదటి పేజి తరువాయి..



సంబందిత అధికారులు బెల్లం నిల్వలపై ఏలాంటి నిఘా పెట్టకపోవటంతో వ్యాపారులు ఇష్టారీతిలో బెల్లం విక్రయాలు సాగిస్తున్నారు. గుడుంబా తయారీ దారులు ఇదే అదనుగా భావించి వారికి కావల్సిన బెల్లాన్ని కొనుగోలు చేసి వాటిని రహస్యంగా నిల్వ చేసుకుంటున్నారు. బెల్లం వ్యాపారులు గుడుంబా తయారీకి ఉపయోగించే ఇతర వస్తువులను కూడ వారు యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. మంథని పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో ఈ బెల్లం నిల్వలు అధికంగా ఉన్నాయని వీటిపైన చర్యలు తీసుకోవాలని పలువురు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. మేడారం జాతర కోసం మొక్కులు చెల్లించటానికి కొనుగోలు చేసిన బెల్లం కొనుగోలు చేసిన వ్యక్తికి సంబంధించిన ఆధార్‌కార్డు నంబర్‌ను రిజిస్టర్‌లో రాయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా ఇష్టారీతిలో బెల్లం గుడుంబా తయారీ దారులకు విక్రయిస్తున్నారు. మంథనిలో బెల్లం నిల్వలను అక్రమంగా ఉంచుకుని మండలంలోని పలు గ్రామాలకు గుడుంబా తయారీ దారులకు విక్రయిస్తున్నారు. ఈ విషయంపైన సంబంధిత అధికారుల దృష్టికి వచ్చినను పట్టించుకోవం లేదని బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. దీనిపైన ఇప్పటికైన ఎక్సైజ్ అదికారులు స్పందించి అక్రమంగా నిల్వ ఉంచిన బెల్లం నిల్వలపైన విచారణ చేయాలని గుడుంబాకు బెల్లం తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

మొదటి పేజి తరువాయి..

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేలా, సూపర్ వైజర్లు, బిఎల్ఓ, గుర్తించబడిన రాజకీయ పార్టీల బిఎల్ఏలతో బూత్ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, యువ, క్రీయాశీల ఓటర్లతో వాక్ టూ పోలింగ్ బూత్ కార్యక్రమాలు, పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతను తెలియపరిచేలా ఎలక్టోరల్ లిట్రసి క్లబ్‌ల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, కళాశాలల్లోని యువ ఓటర్లను ఓటరుగా నమోదు చేసేలా వాట్సప్; ఇతర సాంకేతిక సోషల్ మీడియా ద్వారా సందేశాలను పంపించడం, పబ్లిక్, ప్రైవేటు సెక్టార్‌లలో ఓటరు అవగాహన ఫోరమ్‌లను ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించుట, వలసలు, మరణాలు లేదా గైర్హాజరైన ఓటర్లను గుర్తించేందుకు బిఎల్ఓల ద్వారా ఇంటింటికి వెళ్లి పటిష్టమైన ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఎల్లిపాయల పంట చోరి

## - రైతుకు 50వేల నష్టం

**శంకరపట్నం, ప్రభాత వార్త:** వ్యవసాయ పంటలో సాగు చేసిన ఎల్లిపాయల పంటను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరి చేసి పంట వేసిన ఎల్లిపాయలను ఎత్తుకెళ్ళిన్నట్లు బాధిత రైతు గుండవేని శంకరయ్య బోరున విలపిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ.... కన్నాపూర్ శివారులో తన సొంత వ్యవసాయ భూమి వద్ద సాగు చేసిన ఎల్లిపాయల పంటను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఎత్తుకెళ్ళారని, గురువారం తెల్లవారుజామున వ్యవసాయ భూమి మధ్యకు వెళ్ళి చూడగా ఎల్లిపాయ పంట పూర్తిగా నేలమట్టమై ఉందని, ఆరుగాలం శ్రమించి ఎల్లిపాయల పంట సాగు చేస్తే గుర్తు తెలియని వ్యక్తులు వెళ్ళి పాయల పంటను కోసుకుని ఎత్తుకెళ్ళారని, తనకు సుమారు 50వేల వరకు నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుకున్నాడు. ఎల్లిపాయల దొంగతనంపై కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్ల బాధిత రైతు శంకరయ్య తెలిపారు.



### వేములవాడ నియోజక వర్గ సమస్యలపై అసెంబ్లీలో

# గళం వినిపించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన గళం వినిపించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని, సాగునీటి రంగంలో ఆనాటి స్పీకర్ శ్రీపాద రావు పేరు మీద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ 2 ఫేజ్ 1 పనులకు దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 1737 కోట్లు మంజూరు చేయగా, వాటిలో మరో 10శాతం పనులు పూర్తి చేస్తే వేములవాడ నియోజక వర్గం సుమారు 43వేల ఎకరాలపై చిలుకు సాగునీరు, పంట పొలాలకు అందుతుందని తెలిపారు. కథలాపూర్, బీమారం, మేడిపల్లి మండలాల ప్రజలకు సాగు, తాగునీరుకు ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలకు 2018 సంవత్సరంలో గత ప్రభుత్వం హయాంలో శంకుస్థాపనకే పరిమితమైందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ చెరువును పిసిసి హోదాలో సందర్శించిన వారిగా వేములవాడ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు సూరమ్మ చెరువు రిజర్వాయర్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని మొన్న జరిగిన రివ్యూలో ప్రాజెక్ట్ పనులపై సమీక్ష నిర్వహించడం జరిగిందని, నిధుల విడుదలకు హామీ ఇచ్చారని అన్నారు. అలాగే రుద్రంగి మండలంలోని నాగారం చెరువు రిజర్వాయర్‌లోకి వెళ్లే కాలువలపైన బ్రిడ్జీలు లేకపోవడంతో రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలువలపై బ్రిడ్జీల నిర్మాణంతోపాటు అచ్చయ్య కుంట కాల్వ మరమ్మత్తులు చేయాలని, బాల్కొండ నియోజకవర్గంలోని రాళ్ల వాగు ప్రాజెక్ట్ కింద వేములవాడ నియోజక వర్గం కథలాపూర్ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో సుమారు 3500 ఎకరాలకు సాగునీరు అందించే కాలువలు వర్షాకాలంలో తెగిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరగా కాలువల మరమ్మత్తులు చేయాలని



కోరారు. గత ప్రభుత్వం వేములవాడ దేవస్థాన అభివృద్ధికి ఏటా 100 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన విటిడిఎ సమావేశం ఏర్పాటు చేసి 20 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా వేములవాడ నియోజక వర్గంకు సంబంధించిన పలు విషయాలపై ఆయన అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన గళం ద్వారా సభ దృష్టికి తీసుకుపోయారు.

## కత్తితో పొడిచి గాయపర్చిన యువకుడిపై కేసు నమోదు

### రేకొండలో జరిగిన ఈ సంఘటనతో ఉలిక్కి పడిన ప్రజలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో బుధవారం రోజున రాత్రి సమయంలో జరిగిన సంఘటనలో గ్రామానికి చెందిన యువకుడు కత్తిపోట్లకు గురైన సంఘటన వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామస్థుడు కండె సాయికిరణ్ , ఎల్కపెల్లి నవీన్, ఎల్కపెల్లి రమేష్‌లకు డబ్బుల విషయంలో జరిగిన గొడవను మనసులో ఉంచుకొని సాయికిరణ్‌ను ఎల్కపెల్లి రమేష్ యొక్క తమ్ముడైన ఎల్కపెల్లి నవీన్ కత్తితో పొడిచి గాయపర్చగా, రమేష్ అనే వ్యక్తి కూడా సాయికిరణను కర్రతో దాడి చేసి గాయపర్చినట్లు బాధితుడు సాయికిరణ్ తండ్రి కండే మల్లయ్య ఇచ్చిన ఫిర్యాధు మేరకు రమేష్, నవీన్‌లపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వీరు మాట్లాడుతూ గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, చట్టాన్ని ఉల్లంఘించినా చట్టపర శిక్షలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. గ్రామంలో యువకుడిని కత్తితో దాడి చేసిన సంఘటనపై గ్రామస్థులు భయభ్రాంతులకు గురై ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

## గ్రామసభల్లో ఎంపిడివో, డిప్యూటి తహశీల్ధార్‌లకు సన్మానం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల ముగింపు కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు అయిన జమ్మికుంట ఎంపిడివో కొప్పెల భీమేష్, జమ్మికుంట డిప్యూటి తహశీల్ధార్ నీలం శ్రీనివాస్ లను మడిపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాల తాజా, మాజీ సర్పంచులు మూగల పరుశురాములు, రాచపల్లి సదయ్యలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, పరిశుభ్రంగా ఉండాలన్న ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీముఖ, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ పై కౌశిక్ రెడ్డి మాటలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కమలాపూర్, ప్రభాత వార్త:**

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌కు, కౌశిక్ రెడ్డికి ఆకాశానికి, భూమికి ఉన్నంత వ్యత్యాసం ఉందన్నారు. సహజంగా తెలంగాణ ఉద్యమ కారుడైన మంత్రికి, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల పై మానుకోటలో రాళ్ళదాడికి పాల్పడిన కౌశిక్ రెడ్డికి పోలికే లేదన్నారు. చిల్లర మాటలు మాట్లాడడం ఆపకపోతే కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ శ్రేణులు తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పొడేటి బిక్షపతి, తౌటం రవీందర్, సీనియర్ నాయకులు బాలసాని రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య, మండల బిసి సెల్ అధ్యక్షులు కొండా రమేష్, నాయకులు విష్ణుదాస్, వంశీధర్ రావు, జనగాని శివ కృష్ణ గౌడ్, నాంపల్లి ప్రభాకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక ఎంపిడివోగా శ్రీధర్



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల పరిషత్ అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడివో గా పనిచేసిన కె. శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం నుండి వచ్చినట్లు తెలిపారు. నూతన ఎంపిడివో ప్రత్యేకాధికారిగా వీణవంక గ్రామపంచాయతీ గ్రామ సభలో పాల్గొన్నాడు. ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు.

# నేరాలు-దారుణాలు

## కేశనపల్లిలో భూసేకరణపై గ్రామ సభ



**ముత్తారం, ప్రభాతవార్త.**

జాతీయ రహదారి నెంబర్ 163 జీ నిర్మాణం కోసం చేసే భూసేకరణలో భాగంగా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ గురువారం గ్రామ సభ నిర్వహించారు. కేశనపల్లి గ్రామ పంచాయతీ కార్యాయలంలో కేశనపల్లి గ్రామంలో భూసేకరణ సంబంధించి అవార్డు విచారణ నిర్వహించారు. ఈ గ్రామ సభలో భూమికి నష్టపరిహారం, ఆర్ఎఫ్‌టి ఎన్ఎ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

## పిఆర్ ఎఇపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

**ముత్తారం, ప్రభాతవార్త.**

కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన పిఆర్ ఎఇ రాజ్‌కుమార్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్‌కు ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ గురువారం ఫిర్యాదు చేశారు. ముత్తారం మండలంలో జీతం తీసుకుంటూ డిప్యూటేషన్ మీద అంతర్గాంలో విధులు నిర్వహిస్తున్న పిఆర్ ఎఇ రాజ్‌కుమార్ ఖమ్మంపల్లి గ్రామంలోని భూ లక్ష్మి వద్ద డ్రైనేజీపైన నిర్మించిన కల్వర్ట్‌ను, పోచమ్మ గుడి డబ్బులతో ఊరిలోని గ్రామస్తులం నిర్మించగా, దానికి బిల్లులు చేయటమే కాకుండా, గ్రామంలో మూడు ఇంచుల సిసి రోడ్డుకు బిల్లులు, వాటర్ తొట్లను కల్పుకొని డ్రైనేజీ బిల్లులు చేసి కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే పిఆర్ ఎఇపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, వీలైతే విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## మతిస్థిమితం లేక మహిళ ఆత్మహత్య



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మతిస్థిమితం లేక ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన బర్కటం లక్ష్మి (63) మహిళ మండలంలోని ముస్తాఫనగర్ గ్రామ శివారులోని బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంత కాలంగా లక్ష్మి తనలో తానే మాట్లాడుకోవడం లాంటి మతిస్థిమితం లేని పనులు చేస్తుండేదని ఇంటి నుండి వెళ్లిన లక్ష్మి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రామ్మోహన్ శవ పంచనామా జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# నేటి సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి




**- ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

నేడు బిఎంఎస్ తప్ప మిగిలిన సంఘాలైన సిఐటియుతోపాటు ఎఐటియుసి, ఐఎన్‌టీయుసి, హెచ్ఎంఎస్ యూనియన్‌లు కలిసి దేశ వ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బొగ్గు రంగంలోనూ సమ్మె నోటీసు ఇచ్చినందున సింగరేణి ఉద్యోగులు సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె కోసం సమ్మె నోటీసు ఇవ్వడానికి ముందుకు వచ్చిన సంఘాలు సింగరేణిలో మాత్రం కార్మికుల వద్దకు వచ్చి ప్రచారం చేయకుండా కొన్ని సంఘాలు ఏరియాలో తమ ఆఫీసులలో మాత్రమే సమ్మె ప్రచారం చేస్తున్న తీరును కార్మికులు గమనించాలని కోరారు. కార్మిక వర్గం హక్కులను కాపాడాలన్న ప్రేమ ఏ మాత్రం ఉన్న గెలిచిన సంఘాలు బాధ్యత తీసుకొని కార్మిక వర్గానికి సమ్మె చేస్తున్న అంశాలపై కార్మికులకు గనులపై సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్మిక వర్గం మొత్తం 16న జరిగే సమ్మెలో అన్ని జాతీయ సంఘాలతోపాటు ప్రాంతీయ సంఘాలైన టిబిజికెఎస్ సైతం భాగస్వామ్యం అయ్యి గనులపై ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి బొగ్గు గనుల రక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో కార్మిక సోదరులు యూనియన్లతో నిమిత్తం లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, ఎస్‌కెగౌస్, శంకర్, వంగల శివరాంరెడ్డి, రహీం తదితరులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

**- పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తూనే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ హెచ్చరించారు. గురువారం పెద్దపల్లి నూతన ఎసిపిగా గజ్జి కృష్ణ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ధ్యేయమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం పోలీసులకు ఎంతో అవసరమని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తద్వారా వాటి బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎసిపి గజ్జి కృష్ణను సిఐలు డి.జగదీష్, కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ రావు, సత్యనారాయణ, మల్లేష్‌తోపాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త బంద్‌కు కెవిపిఎస్ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించ లేదని, భారత్ వెలిగి పోతుంది అచ్చేదిన ఆయేగా విశ్వగురు ఆత్మ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీ లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి స్వార్థపూరిత ప్రయత్నాలను అర్థం చేసుకొని ప్రభుత్వంపై తిరగబడే రోజులు



వస్తాయని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మమతత్వ ధోరణులకు నిరసనగా నేడు దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సోచ్ ఫౌండేషన్‌కు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల విరాళం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**




ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు ఇటీవల స్థానిక గాయత్రి విద్యానికేతన్‌లో అందులైన కళాకారులచే నిర్వహించిన సంగీత విభావరిని వీక్షించిన పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు వారి కళకు ఆకర్షితులై ఫౌండేషన్‌కు ఆర్థిక చేయూత అందించేందుకు తమవంతు సహాయంగా విద్యార్థినీ విద్యార్థులు రూ.51,550లను సేకరించారు. ఈ సందర్భంగా సోచ్ ఫౌండేషన్ ప్రతినిధులను పాఠశాలకు ఆహ్వానించి, గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా విద్యార్థులు సేకరించిన 51,550 రూపాయలను గురువారం అందజేశారు. అనాథలు, అంధులు, మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఇంట్రాడ్ సోచ్ సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు.

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో బాంబు దాడిలో మరణించిన అమరవీరులకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మేడగోని రవీందర్, సహ కార్యదర్శి ములుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నివాళి అర్పించారు. ప్రతి సంవత్సరం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మ్యాదగోని రవీందర్, ములుకుంట్ల శ్రీనివాస్, కాస సత్యనారాయణ, కొండపర్తి లింగన్న, లక్ష్మయ్య, శ్రీనివాస్, ఆరెల్లి జలేందర్, యశ్వంత్, మద్దెల శ్రీనివాస్, లడ్డూ, కుమార్, రాకేష్ తదితరులున్నారు.

# కోరుట్ల వార్త



## విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలి

**ధర్మపురి, ప్రభాతవార్త :**



పోలీసుల విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలని ధర్మపురి ఎస్సై ఉదయ్‌కుమార్ అన్నారు. ధర్మపురి ఎస్సైగా గురువారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఎస్సైగా విధులు నిర్వహించిన దత్తాత్రి జగిత్యాలకు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఉదయ్‌కుమార్ ధర్మపురికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతలను రక్షించే విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలం గంగారాం తండాలో (భోగ్ బండారులో ) శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ తాజా సర్పంచ్ భూక్య బొజ్జ నాయక్, గ్రామ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అయిలాపూర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో అయిలాపూర్ క్రికెట్ క్లబ్ అధ్వర్యంలో క్రికెట్ పోటీలను కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈమేరకు ద్యావనపల్లి రాధాకృష్ణ ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయంతో క్రికెట్ క్లబ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని ఈ పోటీలలో 52 జట్లు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్లబ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కేసులపై ఆర్డీవోల తీర్పులు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త : వయోవృద్ధులను కొడుకులు, కోడళ్ల వేధింపులు, నిరాదరణకు గురిచేస్తున్న కేసుల్లో జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన జగిత్యాల డివిజన్ ఆర్డీవో కె.నర్సి్ంహామూర్తి, కోరుట్ల డివిజన్ ఆర్డీవో సోమ రాజేశ్వర్‌లు, వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద ఇచ్చిన తీర్పులను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. జగిత్యాల డివిజన్ పరిధిలోని రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన కాయితి బుచ్చమ్మను నిరాదరిస్తున్న రెండవ కుమారుడు, పెద్ద కోడలిపై జగిత్యాల ఆర్డీవోకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రతినిధుల సాయంతో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆర్డీవో విచారణ జరిపి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ఛాప్టర్ -2 సెక్షన్ 9(1)(2) ప్రకారం ఇద్దరు కొడుకులు, పెద్దకోడలు సమానంగా



పోషణ, బాగోగులు, వైద్యపర ఖర్చులు చూసుకోవాలని, బుచ్చమ్మను ఎలాంటి వేధింపులు, నిరాదరణకు గురిచేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆదేశాలు జారీచేస్తూ తీర్పునిచ్చారు. కోరుట్ల పట్టణానికి చెందిన గంగాధరి దుబ్బయ్య అనే తండ్రి కేసులో కుమారుడు తన తల్లిదండ్రులకు నివాసానికి ప్రత్యేక గది కేటాయించాలని, ప్రతినెల పోషణ ఖర్చులు చెల్లించాలని కోరుట్ల డివిజన్ ఆర్డీవో తీర్పు నిచ్చారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ నివాసి ముద్దుల గంగారెడ్డి అనే తండ్రి కేసులో కూతురు, మనుమడు పోషణ ఖర్చులు ప్రతినెలా రూ.6 వేలు చెల్లించాలని తీర్పునిచ్చారు. బీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్మూర్ లచ్చవ్వ కేసులో తల్లిదండ్రులు నివసిస్తున్న ఇంటిని వెంటనే కుమారుడు మరమ్మత్తులు చేయించాలని తండ్రి నుంచి పొందిన ఆస్తిలో సోదరికి 2 గుంటలు రిజిస్ట్రేషన్ చేయాలని, తల్లికి పోషణ ఖర్చులు, వైద్య ఖర్చులు ప్రతినెలా భరించాలని, భూములకు సంబంధించి తండ్రిపై వేసిన కోర్టు కేసులు వెనక్కి తీసుకోవాలని కోరుట్ల డివిజన్ వయోవృద్ధుల చట్టం ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో సోమ రాజేశ్వర్ తీర్పునిచ్చారు. ఈ కేసుల విచారణలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కౌన్సిలింగ్ అధికారి పిసి హన్మంతరెడ్డి, జగిత్యాల డివిజన్, వబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, నల్ల లక్ష్మినారాయణ, కోరుట్ల డివిజన్, చట్ట సెక్షన్ సహాయకులు పద్మజ, జగిత్యాల డివిజన్, కీర్తి, కోరుట్ల డివిజన్, కేసుల సంబంధిచిన తల్లిదండ్రులు, కొడుకులు, కోడళ్లు పాల్గొన్నారు.

# లక్పతి దీదీపై శిక్షణ కార్యక్రమం



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల రూరల్ మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, మేడిపల్లి మండలాల సెర్ప్ సిబ్బందికి, వివోఏలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణలో మహిళ సంఘాల సభ్యులకు అందిస్తున్న వివిధ రకాల రుణాలకు సంబంధించి అట్టిరుణాల ద్వారా వారికి జీవనోపాదులను కల్పించాలని, వారికి ఆదాయాభివృద్ధికి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి నిర్వహణ ఖర్చులు పోనూ స్థిర ఆదాయం ద్వారా ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు వచ్చే విధంగా ప్రణాళికలు ఎలా రూపొందించాలి అనే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ప్రతి సిసి వారి క్లస్టర్ పరిధిలో గ్రామ ఐక్య సంఘాల అసిస్టెంట్‌ల ద్వారా, గ్రామ సమాఖ్యల సహకారంతో ఇట్టి ప్రణాళికలను రూపొందించాలని శిక్షకులు డిపిఎం మల్లేశం, ఎపియం పి.నరహరి తెలిపారు. స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా అవసరమైన యూనిట్లకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే అర్హత గల సంఘాలకు 10 లక్షల వరకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా వాయిదాలు కూడ వచ్చేలా చూడాలని, బకాయిలకు సంబంధించి స్టేట్ నుండి కూడా రిజిస్టర్ హోదాలో ఉన్న ఒక ఉన్నతాధికారి ద్వారా పర్యవేక్షణ చేయడం, ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో డిపిఎం వనజ, శ్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు, జగిత్యాల, మెడిపల్లి మండలాల ఎపియంలు వి.గంగాధర్, జి.అశోక్, పి.గంగారాం, వి.రాజు, బి.మరియ, కె.రాజేశ్వరి, జి.శ్రీనివాస్, ఎస్ఎన్ అసిస్టెంట్ మేనేజర్ రాణి, యం.ఎస్ఎ పద్మ, రెండు మండలాల విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో మృతదేహం లభ్యం



వెల్గటూర్, ప్రభాతవార్త : వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గోదావరి నది తీరంలో బత్తిని కమల్‌గౌడ్ (27) అనే యువకుని మృతదేహం గురువారం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామానికి చెందిన బత్తిని కమల్‌గౌడ్ డాటా ఎంట్రీ ఉద్యోగం వచ్చిందని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి 70 వేల రూపాయలు, బంధువుల దగ్గర నుంచి 44,500 రూపాయలను తీసుకొని మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి కమల్‌కు అల్లుడైన ఆకుల పవన్‌కు ఫోన్‌చేసి తన డబ్బులు మొత్తం హ్యాక్ అయినాయని చెప్పినాడు. బుధవారం గోదావరి నదిలో శవమై తేలాడు. మనోవేదనతో గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి బత్తిని మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష్మీపూర్‌లో గ్రామస్థాయి సిబ్బందికి సన్మానం



జగిత్యాల అగ్రికల్చర్, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల ఫిబ్రవరి 7 నుండి 15 వరకు జరుగుతున్నటువంటి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ పంచాయతీ కార్యాలయం గ్రామ సభలో స్కూల్ పిల్లలు ఇతర యువత గంజాయి మత్తు మద్యపానం పదార్థాలు బారిన పడకుండా చర్యలు చేపట్టాలని తదితర అంశాల గురించి గ్రామ ప్రజలతో చర్చించి వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, పంచాయతీ సెక్రెటరీ అజయ్, అంగన్వాడీ వర్కర్స్ ఆశా వర్కర్స్ ఎన్ఎం ఫీల్డ్ అసిస్టెంట్ ఆయుర్వేద వైద్యశాల ఫార్మసిస్ట్ విజయ్‌కుమార్, ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ మేఘమాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## తైక్వాండో కలర్ బెల్ట్స్, సర్టిఫికేట్లు ప్రధానోత్సవం



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని శ్రీ దుర్గా ఫంక్షన్‌హాల్‌లో గురువారం రోజున అకాడమిక్ పబ్లిక్ హైస్కూల్ జగిత్యాలకు చెందిన 70 మంది విద్యార్థిని, విద్యార్థులకు తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కలర్ బెల్ట్ టెస్ట్‌లో విద్యార్థిని విద్యార్థులు తమ తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి బెల్టులు, సర్టిఫికేట్లు కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి.సంతోష్‌కుమార్ చేతుల మీదుగా బెల్టులు సర్టిఫికేట్స్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ పబ్లిక్ హైస్కూల్ కరస్పాండెంట్ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఈ రోజుల్లో తైక్వాండో శిక్షణ చాలా అవసరం అని ఈ శిక్షణతో జీవితంలో ధైర్యంగా ఉంటూ ఏదైనా సాధించవచ్చు అని అమ్మాయిలకు తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యగా చాలా ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ తైక్వాండో శిక్షణను తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ పబ్లిక్ హైస్కూల్ వైస్ ప్రిన్సిపల్ పాషా, మేడం గంగా జమున, స్కూల్ సిబ్బంది, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ ఎస్.సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు, తైక్వాండో కోచ్‌లు రమేష్, రమ్య, హైమావతిలు పాల్గొన్నారు.

## బుగ్గారం ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.శ్రీనివాస్



బుగ్గారం, ప్రభాతవార్త : బుగ్గారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడివో బదిలీపై వెళ్లగా ఎం.శ్రీనివాస్ నూతన ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడివో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్ని శాఖల ఉద్యోగులతో సమన్వయంతో విధులు నిర్వహిస్తానని ప్రతి ఒక్కరు విధులలో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఎంపిడివోకు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

## బుగ్గారం ఎస్సైగా శ్రీధర్‌రెడ్డి

### సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బుగ్గారం, ప్రభాతవార్త : బుగ్గారం నూతన ఎస్సైగా శ్రీధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎస్సై సందీప్ కొడిమ్యాల బదిలీపై వెళ్లగా బుగ్గారం ఎస్సైగా శ్రీధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు నిబంధనకు లోబడి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సైని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి సికిరి అంజిత్‌కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొడిసెల నారాయణ, దూడ కిరణ్, దూడ లోకేష్, దూడ నరేందర్, దూడ అజయ్, నక్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ నియామకం



**కమలాపూర్, ప్రభాత వార్త:** రాష్ట్ర, రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ప్రతిపాదనలతో రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్, కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా అంకార్ అశోక్ తో పాటు పలువురు డైరెక్టర్లను నియమించారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అంకార్ అశోక్, డైరెక్టర్లు కొనిశెట్టి మునీందర్, మస్నా చంద్రశేఖర్, చేరాల విజయ, కొలుగూరి కుమారస్వామి, మౌటం రాజు, జక్కు లావణ్య, పులికంటి ప్రభాకర్, కొడెపాక రవి, మైనాల సాంబయ్య, కిన్నెర కృష్ణమూర్తి, కొండ మొగిళి, బండి ప్రశాంత్, మౌటం బాలాజీ, శనిగరం రవీందర్, తరిగొప్పుల నరేష్, బండి రాజు, మౌటం రాకేష్, బాలసాని హరీష్, మొగిళిచర్ల శ్రీనివాస్, పెరుమాండ్ల పరుశురాములు, దయ్యాల రవి, ఎంబాడి ఐలయ్య, చేరాల రోహిత్ తదితరులను డైరెక్టర్లుగా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్, తౌటం రవీందర్ లకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ రంగ కార్మికులు 15 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణ శిక్ష అధికారులు అలీ, రాజశేఖర్, శిల్పులు 60మంది భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ అందజేశారు. అలాగే వారికి ఉచిత ఇన్సూరెన్స్ ఐడి కార్డు, శిక్షణ పొందిన వారికి వృత్తి రీత్యా సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూనె దాము, అక్షయ, ప్రశాంత్, చంద్రశేఖర్, ప్రకాష్, నరేష్, రఘుపతి, నందన, కమల, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ రెడ్డి ట్రాక్టర్లలో డ్రైవర్ రాములు ఇసుక లోడ్ తోవెళ్తుండగా ఆ వైపు గస్తీ కి వెళ్ళిన పోలీస్ ఎదురుకావడంతో ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు.

## ప్రధాన కూడలిని పరిశీలించిన హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం

**- వ్యాపార కూడలి అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు: మేయర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త.** రూ.10 కోట్లతో గోదావరిఖనిలోని ప్రధాన వ్యాపార కూడళ్లను సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ వారు అతి త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రధాన వ్యాపార కూడళ్లయిన లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్, మేదర్ బస్తీలో అభివృద్ధి పనుల కోసం రూ.10కోట్లను మంజూరు చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ వ్యాపారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం వారు రంగారెడ్డి, శేఖర్, విజయ్, రవి, 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, రామగుండం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జమీల్, ఏఈ షాబాద్ తదితరులున్నారు.

## ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది



**కోరుట్ల, ప్రభాతవార్త** ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ ఆడెపు కమలమధు అన్నారు. పట్టణంలోని 15వ వార్డులోని హాజీపుర ఉర్దూ ఘర్‌లో గృహజ్యోతి పథకంలో వివరాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద 2వందల యూనిట్స్‌కు, ఉచిత విద్యుత్ అందించేందుకు సంబంధించిన వివరాలను విద్యుత్ అధికారులు సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పని మడిమ తిప్పని ప్రభుత్వమని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రతి పేదవాడికి స్వేచ్ఛగా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్యామ్, లైన్‌మెన్ గంగాధర్, కార్యదర్శి నజీమొద్దీన్, ఆడెపు మధు, అలీ, ముక్రం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం



**కోరుట్ల, ప్రభాతవార్త** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గా సమక్షంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సివిల్ ఆస్పత్రి ఆవరణలో ఉచితంగా 150మందికి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్స్ వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ రోజు ఉచిత అల్పాహారం అందివ్వడం వల్ల రోజు ఆస్పత్రికి వచ్చేవారు, ఆస్పత్రి అడ్మిన్ అయినవారు, వారి వెంట వచ్చే వారందరికీ ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హంగర్ రిలీఫ్ కోర్ టీం మెంబర్ లయన్ ఉషాకిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజు ఉదయం అల్పాహారం అందిస్తూ భవిష్యత్తులో మధ్యాహ్న భోజనం కూడా అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ వేముల సునీత, క్లబ్ నాయకులు గుంటుక చంద్రప్రకాష్, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, ప్రవీణ్‌కుమార్, అల్లాడి శోభ, ప్రేమలత, శంకర్, రామ్‌నారాయణ, శ్రీనివాస్, ధనుంజయ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## సమస్యల పరిష్కారానికి చర్యలు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ కమీషనర్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌గా ఈనెల 14న తోకటి మోహన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మెట్‌పల్లి మున్సిపాలిటిలో 2018 నుండి 2020 వరకు మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించి ఇక్కడి నుండి కమిషనర్‌గా పదోన్నతిపై తుఫ్రాన్ మున్సిపల్‌కు బదిలీపై వెళ్లారు. ఇప్పుడు సంగారెడ్డి మున్సిపల్ నుండి బదిలీపై వచ్చి మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట లక్ష్మి, ఏఈ అరుణ్, సీనియర్ అసిస్టెంట్ అక్షయ్, ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సివిల్ ఇంజనీర్ల సన్మానం




**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన టి.మోహన్‌ను గురువారం మెట్‌పల్లి సివిల్ ఇంజనీర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిఒ రాజేంద్రప్రసాద్, సివిల్ ఇంజనీర్లు గౌతమ్, సాయికిరణ్, సంకీర్త్, శివచరణ్, వంశీ, ఇర్ఫాన్, ప్రణీత్, గిరి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డిఎస్పిగా ఉమా మహేశ్వరరావు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి డిఎస్పి వంగ రవీందర్‌రెడ్డిని బదిలీపై డిజిపి కార్యాలయంకు వెళ్ళగా సైబర్ క్రైమ్ డిఎస్పిగా విధులు నిర్వర్తించిన కె.ఉమమహేశ్వరరావు మెట్‌పల్లి డిఎస్పిగా బదిలీ కాగా గురువారం మెట్‌పల్లి డిఎస్పి కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- తహశీల్దార్, ప్రత్యేక అధికారి జోగినపల్లి అనుపమ రావు**



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండల ప్రజలు నివాస ప్రదేశాలను వారి కాలనీలను పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యవంతమైన జీవితం పొందాలని తహశీల్దార్, ప్రత్యేక అధికారి జోగినపల్లి అనుపమ రావు మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో గల అన్ని కాలనీలలో పరిశుభ్రత వారోత్స వాలను తొమ్మిది రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. వారోత్స వాలను విజయవంతం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రజలకు, రాజకీయ పార్టీలకు, యువతకు సూచించారు. యువత, విద్యార్థులు సన్మార్గాన్ని ఎంచుకుని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగి, కన్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, ఎలాంటి మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు విద్యార్థులు, యువత బానిస కావద్దని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం



**కోరుట్ల, ప్రభాతవార్త**
కోరుట్ల మున్సి పల్ కార్యాలయంలో మున్సి పల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బట్లు తిరుపతిని జిల్లా టీఎన్‌జీఓఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ సభ్యులు అక్షయ్‌కుమార్, శ్రీధర్, ఇమ్రాన్, రాజశేఖర్, ప్రసాద్, వెంకటేష్, సంధ్యారాణి, మధులత, రత్నాకర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ మల్లేశం యాదవ్‌ను పరామర్శించిన ఈవో సదయ్య, ధర్మకర్తలు



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం ధర్మారం మండలంలోని రాజారంపల్లి గ్రామంలో ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ తల్లి మేకల లక్ష్మీ ఇటీవల మరణించడంతో మల్లేశం యాదవ్ ను ఆలయ ఈవో బి. సదయ్య కలిసి పరామర్శించి వారి తల్లి లక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, డాక్టర్ సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి తో పాటు కనకిరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలకు మొక్కు చెల్లించుకున్న ముస్లీం కుటుంబం



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
భక్తిశ్రద్ధలకు మతం అడ్డురాదని, ముస్లీం మైనార్టీ కుటుంబం వనదేవతలైన సమ్మక్క సారలమ్మ కు తమ కుమారుడు ఎత్తుబెల్లం బంగారం మొక్కు చెల్లించుకున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సర్దార్, షబానా అనే దంపతులు తమ కుమారుడు షానవాజ్ ఎత్తు తులాభారంగా ఫిబ్రవరి 21 నుండి 25 వరకు జరిగే వనదేవతలైన సమ్మక్క సారలమ్మకు తెలంగాణ కుంభమేళాగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతరలో భాగంగా మొక్కుకున్న మొక్కును ముస్లీం కుటుంబమైన తాము తమ కుమారుని నిలువెత్తు బంగారం తులాభారంగా సమర్పించినట్లు ముస్లీం కుటుంబ సభ్యులు తెలిపారు.

## సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు



**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని బంజారాకాలనీలో సంతు సేవాలాల్ విగ్రహం వద్ద బంజారా నాయకులు సేవాలాల్ 285జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చేసిన సేవలను కొనియాడుతూ గిరిజన జాతికి చెందిన సేవాలాల్ తన బంజారా బిడ్డలు కొండలు, గుట్టల ప్రక్కన బ్రతుకుతున్న తన జాతి బిడ్డలను ఏకతాటిపై తేవడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు తన జీవితం మొత్తం పెళ్లి చేసుకోకుండా తన జాతిని ఐకమత్యం చేసిన గొప్ప నాయకులు మా జాతి బిడ్డలకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దయ్య రఘు, నాయకులు గోరుమంతుల సురేందర్, పూల్‌సింగ్, జిజి.నాయక్, వెంకటరాములు, లక్ష్మణ్, శంకర్, మహిళలు లింబాబాయ్, రాజ్‌బాయ్, శారధ, సుపన, రూప, మమత, సేవంత, అమృత, నర్సి బాయ్, పిల్లలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులుగా అనిల్ కుమార్ యాదవ్, రేణుక చౌదరి ఎంపిక పట్ల హర్షం



**ఓదెల, ప్రభాత వార్త:**
కాంగ్రెస్ పార్టీ రాజ్య సభ సభ్యులుగా మాందడి అనిల్ కుమార్ యాదవ్, రేణుక చౌదరి లను శాసన సభ కోట కింద ఎంపిక చేసిన సందర్భంగా ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు కి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఏడవెల్లి విజయపాల్ రెడ్డి, మద్దెల గట్టు యాదవ్, గాజుల శివ కుమార్, గుండేటి శ్రీకాంత్, తొట్ల ఉదయన్, గడ్డం రాజ్ కుమార్, తుమ్మల సదయ్య, గుండేటి రాహుల్, శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం శంఖుస్థాపన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో శ్రీభద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ నిర్మాణం కోసం భూమి పూజ చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొల్యాల గంగాధర స్వామి తెలిపారు. ఈ సందర్భంగా పూజారి గంగాధర స్వామి మాట్లాడుతూ... మొలంగూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి గాజుల శ్రీనివాస్ అనే వ్యక్తి తన సొంత ఖర్చులతో ధ్వజస్తంభాన్ని స్వామి వారి దేవాలయం ఎదురుగా నిర్మాణం చేస్తూ ఉన్నడని, సుమారు లక్ష యాభై వేల వరకు ఉంటుందని, వీరభద్ర స్వామి దేవాలయానికి శ్రీనివాస్ బహుకరణ చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామి వారి ఆశీస్సులు కలగజేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. కోరుట్ల విషాదం..

**కోరుట్ల, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కోరుట్ల చెందిన ఓ యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. పట్టణంలోని రథాలపంపుకు చెందిన వనతడుపుల అజయ్ (26)అనే యువ కుడు ఓ ప్రైవేట్ కంపెనీలో చేస్తున్నాడు. పట్టణానికి చెందిన వనతడుపుల అజయ్, అందె అజయ్, శ్రీపాద సుశాంత్‌లు హైదరాబాద్‌లోని నగరంలోని మాదాపూర్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో వనతడుపుల అజయ్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతడు అజయ్‌కు భార్యతో పాటూ ఇద్దరు కుమారు లున్నారు. హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన యువకుడు మృతి చెందడం, మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో కోరుట్ల పట్టణంలో విషాద చాయలు అలుముకున్నాయి.

# నేడు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌పైన అవిశ్వాసం సమావేశం

**- 15రోజుల క్యాంపు తరువాత తిరిగి రానున్న కౌన్సిలర్లు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పైన మెజార్టీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపైన నేడు ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన 9మంది మున్సిపల్ కౌన్సిలర్లు చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన అవిశ్వాసం తీర్మానం జిల్లా కలెక్టర్‌కు నోటీసులు ఇవ్వగా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు శుక్రవారం అవిశ్వాస తీర్మానంపైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. మంథని మున్సిపల్‌లో మొత్తం 13మంది కౌన్సిలర్లు ఉండగా మున్సిపల్ ఎన్నికల్లో 2కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందగా 11మంది బిఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించారు. కాగా అవిశ్వాస తీర్మానంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన 7గురు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన ఇద్దరితో కలసి చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు శుక్రవారం ఆర్డీవో హనుమనాయక్ అధ్యక్షతన అవిశ్వాస సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మల్లికార్జున స్వామి తగిన ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా అవిశ్వాస తీర్మాణం కలెక్టర్‌కు నోటీసు అందించిన అనంతరం 9మంది కౌన్సిలర్లు క్యాంపుకు తరలివెళ్లారు. 15రోజుల క్యాంపు అనంతరం వారు నేడు మున్సిపల్ కార్యాలయానికి ప్రత్యేక సమావేశానికి రానున్నారు. ఈ మేరకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.




**నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పెండ్రు రమ సురేశ్‌రెడ్డి ?**

మంథని మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా 13వ వార్డు కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డిని ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ గుర్తుపైన కౌన్సిలర్‌గా విజయం సాధించి గత 4సంవత్సరాలుగా ప్రతిపక్ష పాత్రను ఆనాటి ఎమ్మెల్యే నేటి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సమర్థవంతంగా నిర్వహించిన రమ సురేష్‌రెడ్డిని నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది. కాగా మంత్రి శ్రీధర్‌బాబు సైతం రమ సురేష్‌రెడ్డి పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుండి కష్టపడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపు కోసం కృషిచేసిన రమ సురేష్ రెడ్డి నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ అవటం ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లలో ఒకరికి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. ఏది ఏమైన శుక్రవారం మధ్యాహ్నం వరకు నూతన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎవరనేది తేలనున్నది.

# జగిత్యాల ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మెట్‌పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మెట్‌పల్లి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వర రావు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేయడం జరిగింది.

# పట్టణంలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్,285వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ లోని బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీ భూక్యా జవహర్ లాల్ మాట్లాడుతూ సేవాలాల్,బంజారాల ఆరాధ్య దైవమని బంజారాలలో,వలసలు ఆపి సత్ప్రవర్తనతో బాధ్యతాయుతమైన జీవనం గడపాలి అని,అనేక మార్పు తెచ్చారని,ఆవులను మేపుతూ ఆవులలో సర్వ దేవతలు ఉన్నాయి అని ప్రచారం చేస్తూ అనేక రాష్ట్రాలు తిరుగుతూ మహారాష్ట్రలోని ఫౌర ఘడ్‌లో సజీవ సమాధి అయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో నాయక్, దశరథ్‌నాయక్, జగిత్యాల జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు సునావత్ రాంజీ నాయక్, బాలు, గోపాల్, సుందర్, రమేష్, ప్రకాష్, రత్నం ప్రవీణ్ కౌన్సిలర్, దేవేందర్‌నాయక్, ఎతావో గంగాధర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా పత్తిని కొనుగోలు చేయాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**- పెద్దపల్లి పత్తి మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా పత్తిని కొనుగోలు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పత్తి మార్కెట్‌ను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సందర్శించారు. ఈ సందర్భంగా పత్తి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో పత్తిని పరిశీలించి, అధికారులతో మాట్లాడి తొందరగా రైతుల పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులకు సరైన పంటలు పండించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూగిళ్ల మల్లయ్య, భూషణవేణి సురేష్ గౌడ్, భూతగడ్డ సంపత్, సందనవేణి రాజేందర్, నెతేట్ల కుమార్, బొద్దుపల్లి



శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, తూముల సుభాష్, ఉప్పు రాజు, పొగల శ్రీకాంత్, ఎరుకల రమేష్, సత్యనారాయణ రెడ్డి, కొలిపాక చిరంజీవి, నాంసాని శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, సమ్మిరెడ్డి, అర్కూరి సంతోష్, బొక్కల సంతోష్, గన్నమ్మనేని తిరుపతి రావు, నదీమ్ తదితరులున్నారు.

# అవగాహన అడ్వైజ్ కాదు - వార్నింగ్ అనుకోవాలి

**- కనుమరుగైన ర్యాగింగ్ మొదలు పెట్టడం దురదృష్టకరం**
**- విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో క్యాంపస్ కీలక పాత్ర**
**- సీనియర్లు జూనియర్ విద్యార్థులకు పెద్ద మనిషిలాగా మార్గదర్శకంగా ఉండాలి**
**- ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉంచుతామని విద్యార్థులచే ప్రమాణం**
**- విద్యార్థులకు దశ దిశ నిర్దేశించిన సిపి ఎం.శ్రీనివాసులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కనుమరుగైన ర్యాగింగ్ లాంటి అనైతిక చర్యలను మెడికల్ కాలేజీ విద్యార్థులు మొదలు పెట్టడం దురదృష్టకరమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. ఒక ఉన్నతమైన బాధ్యతలు గల విద్యను అభ్యసించే విద్యార్థులు ర్యాగింగ్ లాంటి దుసాంప్రదాయమైన వికృత చర్యలు మొదలు పెట్టడం విచారకరమని ఆయన వ్యాఖ్యానించారు. తాను ఈ ప్రాంతానికి ఒక పోలీసు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రోజు కంటే ఒక రోజు ముందుగా ఇక్కడి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ లాంటి చర్య మొదలు కావడం తనకు బాధ వేస్తుందని అన్నారు. అయితే ఇలాంటి అనైతిక చర్యలను ఎలా రూపు మాపాలో తనకు చాలా తెలుసునని, ఆయన ఈ సంఘటనకు పాల్పడిన వారిని పరోక్షంగా హెచ్చరించారు. ఈ రోజు ఇక్కడ జరిగే అవగాహన సదస్సు ఒక అడ్వైజ్ కాదని, ఇదొక హెచ్చరికగా మాత్రమే ఇలాంటి విద్యార్థులు తీసుకోవాలని సిపి అన్నారు. గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి మెడికల్ కాలేజీలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ సిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాగింగ్‌పై అవగాహన అనే సదస్సులో రామగుండం సిపి ఎం.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దశ, దిశ నిర్దేశం చేశారు. అయితే తాము చేస్తున్న ఈ ప్రయత్నం విద్యార్థులు అవగాహన కోసం కాదని, ఒక హెచ్చరిక లాగా పరిగణిస్తే వారి వారి జీవితాలు ఒక మార్గంలో ప్రయాణిస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. గోదావరిఖనిలోని మెడికల్ కాలేజీలో యాంటి ర్యాగింగ్, యాంటి డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో సిపి ఎం.శ్రీనివాసులు విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌పై యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన నిర్వహించారు. అవగాహన సదస్సుకు హాజరైన సుమారు 400 మంది విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భవిష్యత్‌లో ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సిపి సూచించారు. రామగుండం పోలీసులు, అన్ని విద్యా సంస్థల ఆధ్వర్యంలో




ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడటం, విద్యార్థుల భవిష్యత్‌ను పాడు చేసే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులు మత జూనియర్‌లను సోదరులుగా, గైడ్ లాగా, పెద్ద మనిషిలాగా ఉంటూ వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని సిపి పేర్కొన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాలలో ప్రత్యేక పోలీసు టీంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని కళాశాలలో షీ టీం బృందాలు మఫ్టీల్లో తిరుగుతూ బాడీ కెమెరాలతో రికార్డ్ చేస్తూ నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు. ఇలాంటి ఆకతాయి పనులు గానీ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటివి చేసినట్లయితే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డేగ కళ్ళతో నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు. సిపి పోలీసు అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాగింగ్ అనేది నేరం అనే వార్నింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డాక్టర్ ఎం.చేతన, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, పెద్దపల్లి సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జ్యోతి, పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సుచ్చుశ్రీనివాస్, కమలాకర్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, మహిళా పోలీస్ స్టేసన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, షీ టీం ఎస్ఐలు రాజేంద్ర ప్రసాద్, షైమా, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు శరణ్య, సుగుణాకర్, స్వామి, షీటీం సభ్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు తదితరులున్నారు.

# శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మలకు ఎత్తు బంగారం సమర్పించుకున్న ముస్లిం కుటుంబం

**- సర్వత్ర హర్షం**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో అన్ని మతాలకన్న మానవత్వమే మిన్న అని, మానవులంతా ఒకటేనని, ఆ తదుపరే మతాలు, వారి వారి విశ్వాసాలు పరిగణలోకి వస్తాయని నిరూపించి, సమ్మక్క-సారలమ్మ గిరిజన వనదేవతలకు వాళ్ళ కుమారుని ఎత్తు (బరువు) బంగారం (బెల్లం) కొనుగోలు చేసి, అమ్మవార్లకు సమర్పించుకున్న వైనం తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన ఓ ముస్లిం కుటుంబం అందరి మతాలను.. అందరు పూజించే దేవుళ్లను పూజిస్తారు.. మొక్కుతారు.. నమ్మకంగా ఉంటారు.. గతంలో ఆ కుటుంబంలో ఆమె కుమారుడు మహ్మద్ శనవాజ్ ఆరోగ్య పరంగా కష్టాలు వచ్చినప్పుడు శ్రీసమ్మక్క-శ్రీ సారలమ్మ దేవతలకు తన కుమారుడు ఆరోగ్యంగా కుదుటపడితే.. మంచిగా ప్రాణాలతో సల్లంగా ఉంటే నా బిడ్డ ఎత్తు బంగారం నీకు సమర్పించుకుంటానని ఆ ముస్లిం కుటుంబం మహ్మద్ సర్దార్, మహ్మద్ షాబానా దంపతులు మొక్కుకున్నారంటా.. అమె కుమారుడు ఆరోగ్యంగా కుదుటపడి, విద్యనభ్యసిస్తున్నాడు. ఆ మొక్కును చెల్లించుకోవడానికి కుల మతాలను పక్కనపెట్టి, నమ్మకంతో మొక్కిన ఆ మొక్కును గురువారం తీర్చుకున్నారు. ముస్లిం కుటుంబాలు మనమంతా ఒక్కటేనని చాటిచెబుతూ హిందూ దేవాలయాలకు, హిందువులు, ముస్లిం ప్రార్థన మందిరాలకు వెళ్లి ఎవరి నమ్మకాలను వారు పదిలంగా కాపాడుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుండడంతో నిజమైన లౌకికదేశంగా భారతదేశం నిలువెత్తు దర్పణంగా నిలుస్తున్నది. ముస్లిం కుటుంబం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం జోకించిన సంఘటన కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల, అన్ని కులాల, అన్ని మతాల ప్రజల నుండి హర్షధ్వనాలు వ్యక్తమవుతున్నాయి.



# సంతు సేవాలాల్ యావత్ దేశానికి ఆదర్శప్రాయుడు

**- ఉపకులపతి ఆచార్య సంకశాల మల్లేష్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీలోని లైబ్రరీ ఆవరణలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకశాల ప్రారంభించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్ అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో ఉపకులపతి మాట్లాడుతూ.. సేవాలాల్ గిరిజన జాతిని ఐక్యం చేయడంలో, వారికి సామాజిక చైతన్యం కొరకు పాటుపడిన సంఘసంస్కర్త అని, అతని ఆశయాలను విద్యార్థులు అనుసరించాలని, బంజారా జాతి యొక్క ఔన్నత్యానికి అతను జీవితం ప్రతికని, ఆయన దేశానికకే ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కే.పద్మావతి, ఆర్ట్, సైన్స్, కామర్స్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పట్టణాన్ని సుందరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- కమిషనర్ మోహన్**



**వెట్ పల్లి అర్బన్,ప్రభాతవార్త:** గురువారం మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ 6వ వార్డు, 9వ వార్డు, 26వ వార్డులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. వార్డులలో ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలని, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, ప్రజల నుండి డోర్ టు డోర్ చెత్తను సేకరించాలని తెలిపారు. పట్టణంలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, వీధిలైట్లు రాకపోయిన మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత ఎలక్ట్రిషన్‌కు తెలియజేయాలని తెలిపారు. మెట్పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం నరేష్, అశోక్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌యూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఉద్యోగులకు న్యాయం చేయండి

**- అవుట్ సోర్సింగ్ విధానాన్ని అడ్డుకోకండి**

**- ఏయూఈడబ్ల్యూయూ అధ్యక్షుడు పి.చందర్‌శేఖర్**

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ(ఎస్‌యూ)లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా విధులు నిర్వహిస్తున్న వర్కర్స్, ఉద్యోగులను ఆదుకోవాలని ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏయూఈడబ్ల్యూయూ) అధ్యక్షుడు పి.చందర్‌శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా శాతవాహన యూనివర్సిటీపై అవాస్తవాలు, ఆరోపణలు వస్తుండటం బాధాకరమని పత్రిక ప్రకటన ద్వారా ఆయన వివరాలను వెల్లడించారు. ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్‌లో ఉండి, ఎస్‌యూలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులము సుమారు 14 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు లేకున్నపాటికి బాధ్యతగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ విషయంపై యూనివర్సిటీలో పనిచేసిన ప్రతి వైస్ ఛాన్సిలర్‌కి మొర పెట్టుకోవడం జరిగింది కానీ ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. చివరకు ప్రస్తుత వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సంకసాల మల్లేశంకి మొరపెట్టుకుంటే ప్రభుత్వం అనుమతితో అవుట్ సోర్సింగ్ కోసం జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ఈనెల 6న హైదరాబాద్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఈసీ) సమావేశంలో ఈసీ మెంబర్స్ పాల్గొని జీవో నెంబర్ 1222 ద్వారా ఇప్పటివరకు పని చేస్తున్న వర్కర్స్ ఉద్యోగులను అవుట్ సోర్సింగ్ చేయడం కోసం ఆమోదం తెలిపి, ఈసి మెంబర్స్ సంతకాలు కూడా పెట్టడం జరిగిందన్నారు. కానీ కొంతమంది ఈసీ మెంబర్స్ తీర్మాణం అయిన విషయాల్ని కూడా బయటకు ఇచ్చి అవుట్ సోర్సింగ్ ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు ఉద్యోగ భద్రత రాకుండా ప్రచారం చేయడం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం అవుట్ సోర్సింగ్ కోసం యూనివర్సిటీ టెండర్స్‌కి వెళ్తున్న సమయంలో కొంతమంది ఈసీ మెంబర్స్ మేము సంతకాలు చేయలేదని ఆరోపిస్తూ మా సంతకాలు లేకుండా ఎలా అవుట్ సోర్సింగ్ చేస్తారనే కుట్ర చేస్తున్నట్లు మా యూనియన్ దృష్టికి వచ్చిందని తెలిపారు. మేము యూనివర్సిటీ పుట్టిన కాడి నుండి ఇందులోనే పనిచేస్తున్నాము అటువంటి మాకు ఔట్సోర్సింగ్ కాకుండా అడ్డుకునే ప్రతి ఒక్కరిపై న్యాయపోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని చెప్పారు. కేవలం మేము పేద దళిత, బహుజన బిడ్డలు అయినందునే ఈ కుట్రలు చేస్తున్నారా మరి చెప్పాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్‌ను అడ్డుకునే కుట్రను ఇప్పటికైనా ఆపకపోతే మేము అందరం కలిసి అమరణ నిరాహార దీక్ష చేపడతామని ఈ సందర్భంగా ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మేము మాకు రావాల్సిన హక్కుల కోసం మాత్రమే న్యాయపోరాటం చేస్తున్నామని తెలిపారు. నిజానిజాలు తెలుసుకొని, సమాజంలో ఉన్న వ్యక్తులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో ఈసీ మీటింగ్లఓ అప్రూవల్ అయిన 76 తీర్మానాలు బయటకు రాలేదు, కానీ ఈ ఒక్క 77వ తీర్మానం ఎవరు బయటపెట్టి మా జీవితలతో ఆడుకోవాలని చూస్తున్నారో అందరు గమనించి నిజా నిజాలు తెలుసుకోవాలని దండం పెట్టి మరి చెప్తున్నామన్నారు... ఒక తల్లి కూడా నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిస్తుంది అదేవిదంగా యూనివర్సిటీ మా తల్లి లాంటిది మమ్మల్ని 14 సంవత్సరాలకి పైగా మోసి మాకు జన్మనిస్తా అంటే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. మా బతుకులు, కుటుంబాలు రోడ్డున్న పడే పరిస్థితులు వస్తే అందుకు కారణమైన వారు ఎవరో తెలుసుకొని వారి ఇంటి ముందే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులమైన మేము అందరం కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లో ఉండి శాతవాహన యునివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల భద్రత కోసం చేపడుతున్న అవుట్ సోర్సింగ్ విధానాన్ని అడ్డుకోకండి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అల్ఫోర్స్ 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో గురువారం అల్ఫోర్స్ హై స్కూల్(సిబిఎస్ఈ), అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్(స్టేట్ బోర్డు) కొత్తపల్లి 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని, చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు మధురానుబూతిని కల్పించటానికై, ఉత్తమంగా సలహాలను కల్పించటానికై సాంస్కృతిక కార్యక్రమాన్ని మెమోరిస్ అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాన్ని వీడ్కోలు వేడుక రూపంలో నిర్వహించడం అనవాయితీ అని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు, ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్స్ డిపాజిట్స్ తిరిగి ఇవ్వరా ?

**అయేదేళ్ళు గడిచినా, అధికారి సస్పెండ్ అయినా మార్పు రాదా ?**

**ఎంపిడీఓలు మారుతున్నారు కానీ సమస్య పరిష్కారం చూపడం లేదు**

**మండల చరిత్రలో మరల పునరావృత్తం కావద్దని చేతులెత్తి వేడుకోలు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల చరిత్రలో ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నామినేషన్ కోసం డిపాజిట్ చేసిన లక్షలాధి రూపాయల అమౌంట్‌ను మింగిన అధికారిని నామ మాత్రంగా సస్పెండ్ చేసిన తిరిగి ఆరు నెలల లోపే మరో మండలంలో పోస్టింగ్ ఇచ్చి జిల్లా అధికారులు చేతులు దులుపుకున్నారు కానీ మింగిన అమౌంట్‌ను మాత్రం సదరు ఎంపిడీఓ నుండి రికవరీ చేయించ లేకపోయారు. 2019 జనవరిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన, ఓట్లు డిపాజిట్ సాధించిన అభ్యర్థుల నామినేషన్ డిపాజిట్ అమౌంట్ ఎన్నికలు జరిగిన నెల లోపే తిరిగి ఇవ్వాల్సి ఉండగా, గెలుపొందిన వారి పదవీ కాలం అయిపోయినప్పటికీ నేటి వరకు కూడా సదరు నాలుగు లక్షల రూపాయలు అప్పటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇవ్వక పోవడం బాధాకరం. అప్పటి నుండి అయిదేళ్ళ కాలంలో మారిన ఎంపిడీఓలు కూడా ఇట్టి అమౌంట్‌ను ఇప్పించడంలో దృష్టి పెట్టకపోవడం దౌర్భాగ్యంగా చెప్పుకోవచ్చని మండల ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. గతంలో పనిచేసిన ఎంపిడీఓ ఇట్టి అమౌంట్ నాలుగు లక్షల రూపాయలు మింగిన అంశంపై రాసిన వార్త కథనానికి సస్పెండ్ చేసిన విషయం విధితమే. అయితే అప్పటి 2019 ఎన్నికల సమయంలో సిబ్బందికి, ఇతర అధికారులకు ఇవ్వాల్సిన ఎన్నికల ఖర్చుల అమౌంట్‌ను కూడా సదరు ఎంపిడీఓ ఇవ్వలేదని దాదాపుగా 8లక్షలు దుర్వినియోగం అయినట్లు, లెక్క తేలాల్సిన అమౌంట్ 22లక్షలు ఉన్నట్లు నాటి జడ్పీ సీఈఓ విచారణ అనంతరం నిధులు ఎంపిడీఓ దుర్వినియోగ పరిచినట్లు విచారణలో విలేకరులకు వెల్లడించిన విషయం తెలిసిందే. దుర్వినియోగం అయిన 8లక్షల రూపాయలు రికవరీ అయినట్లు ఉంటే మాజీ ప్రజాప్రతినిధులకు ఎన్నికల నామినేషన్ డిపాజిట్ అమౌంట్ తిరిగి ఇచ్చేవారని కానీ నేటి వరకు కూడా తమకు డిపాజిట్ అమౌంట్ తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమని చిగురుమామిడి మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఇతరులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల చరిత్రలో ఇలాంటి సంఘటనలు పురావృత్తం కావవద్దని, తమ డిపాజిట్ అమౌంట్ కనీసం ఇప్పుడైనా ఇప్పించాలని మండల ఉన్నత అధికారులు, మండల ఉన్నత ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

**చిగురుమామిడి మండల చరిత్రలో సిగ్గుతో తల దించుకోవాల్సిన అంశం ఇది**

**తాజా మాజీ ఉపసర్పంచ్ ఎలగంధుల రాజయ్య (నవాబుపేట)**



తమ అయిదేళ్ళ పదవీ కాలం పూర్తి అయినప్పటికీ కూడా తాము ఎన్నికల సమయంలో నామినేషన్ కోసం చేసిన డిపాజిట్ అమౌంట్ నేటికి తిరిగి ఇవ్వక పోవడం బాధాకరం. ఇవ్వక పోగా అట్టి లక్షలాధి రూపాయల అమౌంట్‌ను అధికారి మింగడం మరింత దౌర్భాగ్యం. ఎంపిడీఓలు మారుతున్నారు కానీ ఇట్టి సమస్యకు పరిష్కారం చూపకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రస్తుత ఎంపిపి, ఎంపిడీఓలు నాటి 2019 ఎన్నికల నామినేషన్ డిపాజిట్ అమౌంట్ ఇప్పించాలని వేడుకుంటున్నట్లు ఎనగంధుల రాజయ్య కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ఎగ్జిబిషన్‌కి ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న సిద్రా రహ్మత్, శుభ్రశ్రీ సాహు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈనెల చివర్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డు ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ ఎగ్జిబిషన్‌కి ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యాసంస్తల ఛైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, ప్రధానో పాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీ కృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలకు ఆర్థిక భరోసా..

**సరికొత్త కార్యక్రమం శ్రీకారం చుట్టిన మాజీ సర్పంచ్ దంపతులు..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

సమాజంలో నాటి నుండి నేటి వరకు ఆడపిల్లలంటేనే నేటికి ఎక్కడో ఒక చోట.. ఎదో ఒక కోణంలో చిన్నచూపు అనేది నిత్యం ఎదురవుతున్న సంఘటనలే.. ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కల్పిస్తే.. మనోధైర్యంతో మరింత ముందుకు సాగుతారని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం శాలపల్లి-ఇందిరానగర్ గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ దంపతులు కొడిగూటి శారద-ప్రవీణ్‌లు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ గ్రామంలో 6-10 వ తరగతి వరకు చదువుతున్న 30మంది ఆడపిల్లలకు ఒక్కొక్కరికి 5500రూపాయల చొప్పున 18 సంవత్సరాల కాలంపాటు చెల్లించడానికి ఆ దంపతులు ముందుకు వచ్చి మొదట దఫాగా 10మంది విద్యార్థినిలకు భారత జీవిత భీమా సంస్థ ఎల్ఐసికి డబ్బులు చెల్లించారు.



గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మాజీ సర్పంచ్ భర్త కొడిగూటి ప్రవీణ్, ఎల్ఐసి ఏజెంట్ గద్దల శ్రీనివాస్‌లు బాలికలకు జీవిత భీమా బాండ్లు అందజేసారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తమ గ్రామంలో బడిబయట పిల్లలు ఎవరు ఉండకుండ 1-10 వ తరగతి వరకు బాలికలను, బాలురలను గత రెండు సంవత్సరాలుగా తన సొంత వాహనంలో నాలుగు కిలోమీటర్లు ఉదయం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తీసుకెళ్లి సాయంత్రం వారి ఇంటికి తీసుకువస్తున్నానని, ఉచితంగా సేవలందించడం జరుగుతుందన్నారు. తమ గ్రామంలో నూటికి నూరు శాతం సంపూర్ణ అక్షరాస్యత సాధించాలన్న లక్ష్యంతో తన భార్య, తాను విద్యకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. ఈ జీవిత భీమా సంస్థ ద్వారా ప్రతి బాలికకు 18సంవత్సరాల పాటు సంవత్సరానికి లక్ష 50వేల రూపాయలు తామే చెల్లిస్తామని, ఆ తర్వాత ఒక్కొక్క బాలికకు 12లక్షల రూపాయలు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు. ఆడపిల్లలు చదువుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రవీణ్ తెలిపారు. ప్రవీణ్, ఆయన భార్య శారదలు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మేదావి, ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేసారు.

# నోరు అదుపులో పెట్టుకో కౌశిక్ : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీవు మంత్రి పొన్నం ప్రభాకర్‌ని విమర్శించే స్థాయి నీకు లేదని, నోరు అదుపులో పెట్టుకోమని లేకుంటే ఖబడ్ధార్ అని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ కాలుగోటికి సరికావు అని, పొన్నం ప్రభాకర్ గత 35 సంవత్సరాలుగా ఎన్ఎస్‌యుఐ విద్యార్థి దశ నుంచి ఎన్నో ఉద్యమాలు చేసి అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదురులేని నాయకుడిగా ఎదిగిన నాయకుడని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల కోసం ఎన్నోసార్లు జైలుకు వెళ్ళిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని తెలిపారు. మా మంత్రుల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులం, కార్యకర్తలం నువ్వు నియోజకవర్గంలో అడుగుపెడితే అడుగడుగునా అడ్డుకుంటామని, నియోజకవర్గంలో తిరుగనియ్యం అని హెచ్చరించారు.

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. జమ్మికుంట మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ కు, కౌశిక్ రెడ్డికి.. ఆకాశానికి, భూమికి ఉన్నంత వ్యత్యాసం ఉందన్నారు. సహజంగా తెలంగాణ ఉద్యమ కారుడైన మంత్రికి, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల పై మానుకోటలో రాళ్ళదాడికి పాల్పడిన కౌశిక్ రెడ్డికి పోలికే లేదన్నారు. పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. పార్టీలు మార్చిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని మీరు నాలుగు పార్టీలు మారిన వ్యక్తులు అని బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన, నాయకుల పైన, కార్యకర్తల పైన అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు అరకాల వీరేశలింగం, రాచపల్లి రమేష్, పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము, పొనగంటి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుగుల మల్లయ్య, పోతుల విజయ్, మడిపల్లి అశోక్, సోమల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బిఎస్‌పి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం జాన్వాడలో ఒక క్రిస్టియన్ మైనార్టీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి ల మీద ఆర్ఎస్ఎస్, బిజెపి, కాంగ్రెస్ గుండాలు దాడి చేసి గాయపరచగా వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్వాడకు వెళ్ళగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసనగా గురువారం బిఎస్‌సి హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు వాసాల రామస్వామి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జీ మీద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు వాసాల రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని, మతోన్మాద గుండాలను వెంటనే అరెస్టు చేయాలని, క్రిస్టియన్ మైనార్టీలకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, అసెంబ్లీ ఇంచార్జీ దొడ్డే శ్రీనివాస్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మంద సమ్మయ్య, జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, జిల్లా ఈసీ మెంబర్ పుల్లాల నరేష్, నాయకులు కొంగల కుమార్ యాదవ్, గిన్నారపు మహేందర్, మ్యాకమల్ల వెంకటేష్, రేణిగుంట్ల రంజీత్ లతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# బాధ్యతలు స్వీకరించిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్‌జీ..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ (ఏసిపి)గా సిహెచ్ శ్రీనివాస్‌జీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు విధులు నిర్వర్తించిన ఎల్ జీవన్‌రెడ్డి రిలివయ్యారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఏసిపికి పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ హుజురాబాద్ సబ్ డివిజన్‌పై తనకు అవగాహన ఉందని, గతంలో ఈ ప్రాంతంలో విధులు నిర్వర్తించానని శ్రీనివాస్‌జీ అన్నారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మొదట శాంతిభద్రతలు పరిరక్షణ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యాత ఇవ్వడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో శాంతి భద్రతలను కాపాడుతానని

శ్రీనివాస్‌జీ భరోసా ఇచ్చారు. తన పరిధిలో చట్టం పరిధిలోకి వచ్చే అంశాన్ని ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు, ప్రజలు వేరు వేరు కాదని, యూనిఫాంలేని ప్రతి పౌరుడు పోలీసేనని, బాధ్యతయుతంగా ప్రతి పౌరుడు చట్టంపై అవగాహన కల్గిఉండాలని కొత్తగా వచ్చిన ఏసిపి శ్రీనివాస్‌జీ ప్రజలకు వివరించారు.

# ముగిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మొదటి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

గత ఐదు రోజులుగా డింగరి ప్రవీణాచార్యులు, ఎల్బాక ఫణిశర్మ, దేశ్‌ముఖ్ విజయ్ శర్మల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా లక్ష్మి చెన్నకేశవ స్వామి మొదటి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని గురువారం శంఖచక్రాలకు, చక్రస్నానం(చక్రతీర్థం)తో ఉత్సవాలు ముగిశాయి. ఈ ఐదు రోజుల పాటు జరిగిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వామివారిని కోరారు.

# జమ్మికుంట ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన భీమేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట ఎంపిడివోగా కొప్పెల భీమేష్ జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన భీమేష్ బదిలీ పై జమ్మికుంట కు వచ్చారు. జమ్మికుంటలో విధులు నిర్వహించిన కల్పన బదిలీ పై హన్మకొండ కు వెళ్ళారు. బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో భీమేష్ ను ఎంపివో సతీష్ కుమార్, ఘనంగా సన్మానించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# బిరుదు రాజమల్లు ఆశయాలను కొనసాగించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిసి ముద్దుబిడ్డ బిరుదు రాజమల్లు ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బిరుదు రాజమల్లు పెద్ద కర్మను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న పాల్గొని మాట్లాడుతూ బిరుదు రాజమల్లు ఎమ్మెల్యేగా ఎనలేని కృషి చేశారని, ఎంతో మంది కార్యకర్తలను చేరదీసి నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దారని, బడుగు, బలహీన వర్గాలు ఎంతో మందికి అండగా నిలిచారని అన్నారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ మాట్లాడుతూ మంచి వ్యక్తిని కోల్పోయామని, తను లేని లోటు బాధాకరమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ చిన్నతనం నుండే రాజకీయాల వైపు రాజమల్లు ఎక్కువ ఆసక్తి చూపే వారని, బిరుదు రాజమల్లుకు వేలాది మంది అభిమానులు ఉన్నారని అన్నారు. సంతాప సభ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు అభిమానులు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని బిరుదు రాజమల్లుతో ఉన్న అనుబంధాన్ని ఎంతో మంది గుర్తు చేసుకున్నారు. బిరుదు రాజమల్లు సేవలను గుర్తు చేస్తూ ఆయన పేరు మీద ముద్రించిన బుక్ లెట్‌ను ఎమ్మెల్యే విజయ రమణా రావు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, సోమారపు సత్యనారాయణ, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ టిఎస్ టిఎస్ చైర్మన్ చిరుమళ్ల రాకేష్, స్థానిక నాయకులు, జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్, సారయ్య గౌడ్, మస్రత్, కుమార్ కిషోర్, అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన సత్తయ్య

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సత్తయ్య గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇక్కడ పది సంవత్సరాలుగా పని చేసిన చిరంజీవి జగిత్యాలకు ఎంపిడిఓగా పని చేసిన సత్తయ్య ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి అధికారిగా బదిలీపై వచ్చారు. గురువారం ఆయన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. అంతేగాకుండా ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్ గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించనున్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి వజీర్ హైమద్, టైపిస్ట్ రాజు నాయక్, ఆఫీస్ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా ఎంపిడిఓను కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామ పంచాయతీలో మత్తు పదార్థాలపై గురువారం అవగాహన సదస్సు, గ్రామ సభ నిర్వహించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలోఎంపిటిసి ల్యాగాల శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ అవార్డు అందుకున్న రాజమౌళి




యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ అవార్డు 2024ను యైటింక్లయిన్‌కాలనీకి చెందిన నాగుల మల్యాల రాజమౌళి అందుకున్నారు. ఈ మేరకు ఈ నెల 11న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపలిలో జరిగిన సమావేశం సందర్భంగా జాతీయ అవార్డును నేషనల్ చైర్మన్, బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా నాగుల మల్యాల రాజమౌళి అందుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోంస బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, వార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాదె వెంకటేశంలు పాల్గొన్నారు.

## పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి



వేములవాడ, ప్రభాతవార్త.

10వ తరగతిలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని మోటివేషన్ వ్యాఖ్యాత బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుపై అవగాహణ పెంచుకొని ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. పట్టుదలతో చదివి మెరుగైన మార్కులు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న ప్రెసిడెంట్ గోస్కుల రవి, ట్రెజరర్ రోమాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించే అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్‌కు ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 16 నుంచి 18 వరకు హైదారాబాద్‌లోని ప్రొపెషర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చం యూనివర్శిటీలో అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్, సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి రైతులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత పరిశ్రమల సమాక్య (సిఐఐ) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికలపై రెండు రోజుల పాటు కాన్ఫరెన్స్ సెషన్స్ ఉంటాయని, అగ్రిటెక్ సౌత్ 2024 సందర్శించడానికి రైతులను సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో రైతులు సందర్శించాలని, మరిన్ని వివరాల కోసం డానియల్ జార్జ్ సెల్ 9849114758, ప్రణీత్ సెల్ 9849470365లను సంప్రదించాలని ఆది రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆటో డ్రైవర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లు దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఆటోల బంద్ పిలుపులో భాగంగా కార్పొరేషన్‌కు సంబంధించిన ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ యథావిధిగా ఆటోలను నడుపుకోవాలని రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కండె క్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.చోటు ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరూ కూడా పూర్తి స్థాయిలో ఆటోలను బంద్‌లో పాల్గొనకూడదని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో డిఆర్‌డిఓ సందర్శన

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలో డిఆర్‌డిఓ బి.శేషాద్రి గురువారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్‌డిఓగా బి.శేషాద్రి బాధ్యతలు స్వీకరించిన తరువాత క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లి, పోతుగల్ గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ పథకం నర్సరీలు, పలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఎంపిడిఓ వి.భాస్కర శర్మ, ఎపిఓ ఆనంద్ మోహన్, టిఎ కనకరాజ్, రమేష్, పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఆర్‌డిఓకు శాలువా కప్పి సత్కరించారు.



# గుర్తు తెలియని వ్యక్తులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ధైర్యంగా మహిళలు ముందుకు వస్తేనే వేధింపుల నుండి బయటపడగలరు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన**





**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, యువతులు ధైర్యంగా ముందుకు వస్తేనే వేధింపుల నుండి బయటపడగలరని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఉమెన్ సేఫ్టీ, మహిళల రక్షణ చటాలపై షీ టీం ఆధ్వర్యంలో గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో విద్యార్థినిలతో ఎస్పీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లడమే మార్గామన్నారు. పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేధింపులకు సంబంధించి ఏదైన చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లోని తల్లితండ్రులకు గాని, టీచర్స్ కు గాని తెలియచేయాలన్నారు. ఎవరైన తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నించిన ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీం విద్యా సంస్థలు, బస్టాండ్‌లు, మహిళలు పనిచేసే ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్‌లలో నిరంతరం నిఘా ఉంచుతూ, మహిళా చట్లాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రోడ్డుపై వెళ్తుండగా ఎవ్వరైన వేధించిన, అవహేళలనగా మాట్లాడిన, ఉద్దేశ్యపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నంబర్ 8712656425కు పిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైన తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930కు ఫోన్ చేయాలని, నేరగాళ్ల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చునన్నారు. సమావేశంలో డిఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రామ్మోహన్, షీ టీం ఎఎస్సై ప్రమీల సిబ్బంది ప్రియాంక, రమాదేవి, శ్రీధర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కమీషనర్ గా కె. నాగరాజు బాధ్యతల స్వీకరణ



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మున్సిపల్ నూతన కమీషనర్‌గా కె. నాగరాజు పదవి బాద్యతలను గురువారం స్వీకరించారు. ఆయన క్యాతన్‌పల్లి మున్సిపాలిటి నుండి చొప్పదండి మున్సిపల్ కమీషనర్‌గా బదిలిపై వచ్చారు. చొప్పదండిలో విధులు నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ బదిలిపై తొర్రూరు వెళ్లారు. ఈ సందర్బంగా మున్సిపల్ సిబ్బంది నూతనంగా నియామకం అయిన మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజుకు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌ప్రశాంత్‌కుమార్, సిబ్బంది అంజయ్య, వసంత్‌కుమార్, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలిపై వెళ్లిన కమీషనర్‌కు ఘనంగా విడ్కోలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వర్తించిన పి. శాంతికుమార్ బదిలిపై తొర్రూరువెళ్లడంతో గురువారం ఆయన రిలివ్ కాగా మున్సిపల్ సిబ్బంది ఆయనకు ఘనంగా విడ్కోలు పలికారు. వారు మున్సిపల్ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ. రాజేశం, సిబ్బంది అంజయ్య, రవీందర్, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్‌బంద్ విజయవంతం చేయండి

**చొప్పదండి ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హమీ కార్మికులతో ఆయన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. కార్మికులంతా గ్రామీణ బందులో పాల్గోనాలని పిలుపునిచ్చారు. రైతులు, కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కవ్వంపల్లి అజయ్ పలువురు ఉపాధి హమీ కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికుల సేవలు మరువలేనివి



**చొప్పదండి ప్రభాతవార్త:**

గ్రామ పంచాయితీలలో పారిశుద్య కార్మికులుగా సేవలను అందిస్తున్న వారి సేవలు మరువలేనివని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు గ్రామ ప్రత్యేకాధికారి మండల తహసీల్దార్ జక్కని నరేందర్ అద్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్బంగా పారిశుద్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి ఎండి మెహతాబ్, పల్లెదవాఖాన డాక్టర్, అంగన్‌వాడి టీచర్ స్వరూప, శ్రీ వెంకటేశ్వర సేవాసమితిఅద్యక్షులు గాండ్ల సతీష్, మాజీ ఆదర్శ రైతు జయంత్‌రావు, డీలర్ వనజ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి, పారిశుద్య కార్మికులు, గ్రామ పంచాయితి సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జగదాంబ తండాలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని పురస్కరించుకుని బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి గిరిజన ప్రజలను జాగృతం చేయడానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వం రంజాన్, గురునానక్ జయంతికి సెలవులు ప్రకటించిన విధంగా సేవాలాల్ జయంతిన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సేవ సమితి అధ్యక్షులు భాస్కర్ నాయక్, నాయకులు బాల్య నాయక్, అర్జున్ నాయక్‌తో పాటు పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలికి జాతీయ పురస్కారం..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం మామిడాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణికి నేషనల్ ఇన్నోవేటివ్ శిక్ష రత్న పురస్కారానికి ఎంపికైనట్లు చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన నవీచారిగతి విద్యార్థ్ సమూహ సంస్థ ప్రకటించింది. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు, గుణాత్మక నైతిక విలువలు పెంపొందించడంతో పాటు పలు విద్యా సామాజిక సేవలలో పాల్గొంటున్నందుకు గాను అవార్డు ను అందించినట్లు సంస్థ ప్రకటించింది. అవార్డుకు ఎంపికైన సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోమల స్వామి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి ఓబిసి చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆమోదం మేరకు జమ్మికుంట మండల బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోమల స్వామి ని నియమించారు. నియామకపు ఉత్తర్వులను గురువారం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు ఎగ్గేటి సదానందం నియామక ఉత్తర్వుల కాపీ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తామని సోనియా గాంధీ నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, మల్లయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చెక్కపల్లిలో కబడ్డీ క్యాంపు

-- క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ముస్కు తిరుపతి రెడ్డి

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

నేటి నుండి 18వ తేది వరకు సూర్యాపేటలో జరగనున్న 33వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులకు వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ క్యాంపు ఏర్పాటు చేయగా ఈ క్యాంపు గురువారంతో ముగిసింది. క్యాంప్ లో పాల్గొన్న క్రీడాకారులకు వేములవాడ పట్టణంలోని శ్రీ ఆంజనేయ ఆటో మొబైల్స్ యజమాని ముస్కు తిరుపతి రెడ్డి క్రీడా దుస్తులను అందించాడు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చొప్పరి మల్లేశం, బొడ్డు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, లయ యూత్ క్లబ్ అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, చెక్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గీస శ్రీనివాస్, అడ్డిగ శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల వెంకటేష్, నేరెళ్ళ శ్రావణ్, మెతుకు సంపత్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

## బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలంలో ముత్యంపేట తక్కలపల్లి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాల చేత మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి సుదర్శన్, జగనం శ్రీనివాస్, బద్దం తిరుపతి రెడ్డి, పంజాల మల్లేశం, పంజాల శ్రీనివాస్, కొంక నర్సయ్య, త్రినాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు లైన్స్ క్లబ్ వేములవాడ రాజన్న ఆధ్వర్యంలో మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మోటివేషన్ వ్యాఖ్యత బుర్ర మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని పోగొట్టేలా అద్భుతమైన ఉపన్యాసం ఇచ్చి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న ప్రెసిడెంట్ గోస్కుల రవి, ట్రెజరర్ రోమాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూరా సదానందం, అంజనీ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

- స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త.:గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి, కిష్టంపేట గ్రామంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసు కోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుద్ధి చేయించారు. పారిశుధ్యం కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని కోరారు. అలాగే వీధి లైట్లను ఎప్పటికప్పుడే చూడాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బందితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా స్పెషల్ ఆఫీసర్ల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. వారం రోజుల పాటు పారిశుధ్య కార్య క్రమాలను నిర్వహించడం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**మల్యాల, ప్రభాత వార్త:**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల దూషిస్తూ మాట్లాడినందుకు నిరసనగా మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డి, కటకం వినయ్, నాయకులు లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, ప్రవీణ్, లక్ష్మణాచారి, శ్రీకాంత్, బక్కశెట్టి శ్రీనివాస్, హుస్సేన్, మ్యాక సాయి, తాళ్ళ హరినాథ్, మిలిటరీ శ్రీనివాస్, అనిల్ కుమార్, నరసింహ రెడ్డి, మారుతి, రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణంకు అనుమతి ఇవ్వవద్దు

**చందుర్తి, ప్రభాతవార్త.**



ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు తీర్మాణించారు. చందుర్తి మండలం తిమా మ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ ప్రత్యేకాధికారి శాంతయ్య అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఇతర గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు చర్చి నిర్మాణం చేపట్టి మాత మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణం కోసం పనులు చేపట్టగా, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి అడ్డుకోవడం జరిగిందని అన్నారు. గ్రామంలో క్రిస్టియన్లు లేరని, ఇల్లు నిర్మాణం పేరిట చర్చి నిర్మాణంకు అనుమతి ఇవ్వవద్దని అన్నారు. చర్చి నిర్మాణానికి అనుమతిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి వినోద, నాయకులు లక్ష్మీపతి, నల్లపు దివాకర్, రామిడి మల్లయ్య, గడికొప్పుల పోషవ్వ, పిట్టల చంద్రయ్య, అజీమ్, శ్రీనివాస్, మహేష్, కుల సంఘాల నాయకులు తదితరులున్నారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్, విటమిన్ సి మాత్రలను అందజేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ వైద్యులు ప్రభాకర్, అభినయ ఫార్మాసిస్ట్ సంధ్య, ఎఎన్ఎం దేవలక్ష్మి, దివ్య, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి సన్మానం

**పాలకుర్తి, ప్రభాత వార్త:** ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ ఫలితా లలో పాలకుర్తి మండలం భామల నాయక్ తండానికి చెందిన సాగర్, శాంలాల్, భరత్, రాజేష్, స్టాఫ్ నర్స్‌గా అక్షర అర్హత సాధించిన వారికి తాజా, మాజీ సర్పంచ్ రాజు నాయక్ పూలమాలతో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్ మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో నిర్వహించే ఉద్యోగ పోటీ పరీక్షల్లో గ్రామంలోని యువకులు పట్టుదలతో పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగ అర్హత సాధించి వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా నిలుస్తారని, చదువుకునే యువకులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వారికి అండగా నిలుస్తానని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**పాలకుర్తి, ప్రభాత వార్త:** పాలకుర్తి మండలం భామల నాయక్ తండాలో మాజీ, తాజా సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను గ్రామపెద్దలు, యువకుల ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెల్లన్, మంజి, కోట్లియా, సారయ్య, నమ్మయ్య, రాజు, శామ్యూల్, గట్టయ్య, తదితరులు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ధర్మభిక్షం

..గౌడ సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్

**మునుగోడు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , కమ్యూనిస్టు నాయకులు,మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని మండల కేంద్రంలో గురువారం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే రాజకీయాలలో రాజకీయాలలో ప్రవేశించి,తోటి విద్యార్థులను చైతన్యపరిచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనం అయ్యిందన్నారు.నల్లగొండ జిల్లాలో కార్మిక సంఘాన్ని, కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపిగా ఆయన చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుకు వినిపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ఆయన కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించి దున్నేవాడిదే భూమి అన్నట్లుగా, గీసేవాడిదే చెట్టు అన్న నినాదంతో వారి హక్కులకోసం పోరాడిన యోధుడని,ఆయన సాగించిన కృషి ఫలితంగానే వృత్తిలో భాగంగా గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చిందన్నారు. ప్రజా క్షేత్రంలో చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి



తరువున కలబడిన ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ఆదర్శప్రాయుడు కామ్రేడ్ ధర్మభిక్షం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాగరాజు, నకరికంటి యాదయ్యగౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, చావల శ్రీను,మాదగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కైలాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, గోపగోని పాపయ్య గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## జవ్వాడ సంఘటపై బిఎస్పీ పోరాడుతుంది

బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్

**చండూరు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్‌ఎస్ ప్రవీణ్ కమార్ బిసి,ఎస్సీ, మైనార్టీ ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా పోరాడుతుంటే అదే ప్రాంతానికి చెందిన మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్య సిగ్గుపడే విధంగా ఉన్నాయని, క్రిస్టియన్, మైనార్టీ దళిత సోదరులను రాళ్లతో రాడ్లతో రక్తపాతం సృష్టించిన మూర్ఖులపక్షంగా మాట్లాడారని బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్ అన్నారు.గురువారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ రక్తపాతం బిజెపివల్ల జరిగిందా, ఆర్‌ఎస్‌ఎస్ వల్ల జరిగిందా సమాజం చూస్తుందని,ఇకనైనా కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్‌ఎస్‌లు చోద్యం చూడకుండా వారికి న్యాయం జరిగేలా చూడాలని, సంఘవిద్రోహులపై చర్యలు తీసుకోవాలన్నారు.జవ్వాడ దళితులకు న్యాయం జరిగేవరకు ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోపల్లేటి వినోద్‌కుమార్, బూసిపాక మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

...సిఐ జలేందర్‌రెడ్డి

**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని నాంపల్లి సర్కిల్ సిఐ జలేందర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి ,మర్రిగూడ, నాంపల్లి, సర్కిల్ సిఐగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించి చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ హక్కులకు భగం కలిగిస్తే సహించేది లేదని అన్నారు. ప్రవర్తనలో మార్పు లేకుండా అల్లర్లు సృష్టిస్తే పిడియాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.బైండోవర్ తరువాత ఏదైనా




నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో వచ్చే తప్పుడు ప్రచారాలకు స్పందించవద్దని,చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి వెంట చింతపల్లి ఎస్ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మాసవారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి. చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్,మంజుల కుమార్తె వివాహానికి బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పూల యాదయ్య, ఉజ్జయిని నర్సింహ్మారావు,మల్లోజు గోపి, జిట్ట జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వేలానికి టెండర్లు వేసిన జాతర నిర్వాహకులు

-ఖరీదుగా మారిన చిన్న మేడారం జాతర

-అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు వేసిన నిర్వాహకులు

-సంబంధిత శాఖల నిర్లక్ష్యం హస్తంతో కార్యకలాపాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చిన్న మేడాజరం జాతర నిర్వాహకులు అధికారుల అండదండలతో అక్రమ ధనార్జనకు, భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు పూర్తి చేశారు. ఏకంగా ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారుల కళ్ళు కప్పి బెల్ట్ షాపులకు టెండర్ వేశారు. అందుకోసం ఓ వ్యక్తికి రూ.45వేలకు టెండర్ ఖారరు చేసి డబ్బులు వసూలు చేశారు. టెండర్ దక్కించుకున్న సదరు వ్యక్తి జాతరలో ఎన్నైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ఎంత ధరకైనా మద్యాన్ని విక్రయించుకోవచ్చని నిర్వాహకులు అభయం ఇచ్చారు. అందుకోసం అధికార పార్టీ ప్రతినిధులతోనూ, ఎక్సైజ్ పోలీసు అధికారులతో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తాము అన్ని చూసుకుంటామని నిర్వాహకులు మద్యం టెండర్లు దక్కించుకున్న వ్యక్తికి అభయమిచ్చారు. మద్యం టెండర్లతోపాటు అధికారులను అడ్డం పెట్టుకొని అనేక అక్రమ టెండర్లు వేసి రూ.15 నుండి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని భక్తుల నుండి వసూలు చేసేందుకు నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న మేడారం జాతర నిర్వాహకులు భక్తుల ఆర్థిక దోపిడీని కొనసాగిస్తూనే ఉండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే పేదల దేవతలుగా ఖరీదుగా మారడం పట్ల భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ నిజాయితీని చాటుకోవాలని కోరుతున్నారు. రాజాపేట మండలంలో వల్లూరు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరలు పేదలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఖర్చు లేకుండా దర్శనాలు మొక్కులు కానున్న నేపథ్యంలో చిన్న మేడారం జాతర నిర్వాహణ పరిస్థితి ఈ విధంగా ఉండడం విశేషం. చిన్న మేడారం జాతరలో మద్యం విక్రయ టెండర్లపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.

## మేడారంలో కన్నుల పండుగగా శ్రీలక్ష్మీనర్సింహ్మా స్వామి కళ్యాణం

**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**



మండలంలోని మేడారం గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామిగా నెలకొన్న స్వామి వారి కళ్యాణ వేడుకలను గురువారం నాడు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు, బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారు జామున శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా ఆలయ కమిటి సభ్యులు,భక్తులు,ప్రజలు ఘనంగా నిర్వహించారు,కళ్యాణాన్నికి చుట్టు ప్రక్కల భక్తులు భారీ సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ యల్మూరి చెన్నారెడ్డి,వైస్ చైర్మన్ విడియాల సత్యంలు వేడుకలలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా మూడు రోజుల పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.

## యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

-రాజాపేట ప్రత్యేకాధికారి దినకర్

**రాజాపేట ప్రభాతవార్త:**

యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాజాపేట ప్రత్యేక అధికారి దినకర్ కోరారు. గురువారం రాజాపేట గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని, అంగన్వాడీ, ఆశ, ఎంఎన్‌ఎం ఇతర గ్రామపంచాయతీ పరిధి లోని ఉద్యోగులను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, దాచేపల్లి రాజు, తాజా మాజీ సర్పంచ్ తాడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, గౌటె లక్ష్మణ్, నమిల కేదారి, పద్మోళ్ల ప్రభాకర్, రాంగళ్ల శ్రీనివాసులు, ఎర్రగోకుల జస్వంత్, బెడిద వీరేశం, నరిశెట్టి కరుణాకర్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను సన్మానించిన రఘునాధపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాన్ని ప్రతినిత్యం శుభ్రంగా ఉంచుతున్నటు వంటి పారిశుద్ధ్య కార్మికులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కటకం గణేష్, కటకం ప్రశాంత్, కలకుంట్ల సంపత్, రచ్చ నరసింహులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



జూలపల్లి,ప్రభాతవార్త :
జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం రోజున జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ముందుగా జూలపల్లి మండలం కుమ్మరికుంట వద్ద గల డీ-83 కాల్వ ఎస్కెప్,ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డీ-83 కాల్వ,హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్,చొప్పదండిలోని రేవెల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలో మీటర్ వద్ద డీ-83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి వృధా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని,గతంలో మంచి ఫలితాలు ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని,జిల్లా వ్యాప్తంగా ఆయకట్టుకు సాగునీరు విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి,ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర,ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్,ఈఈ నీటిపారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## పంట పొలంలో మిషన్ భగీరథ పైప్ ప్రత్యక్షం



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని యాదరికుంట ప్రాంతంలో రైతు పంట పొలంలో మిషన్ భగీరథ పైప్ దర్శనమిచ్చింది. గ్రామంలో యాదరి కుంట ప్రాంతంలో ఓ రైతు మిషన్ భగీరథ పైప్‌ను వ్యవసాయ క్షేత్రంలో నీటి కోసం వినియోగించగా, అక్కడి రైతులు విషయాన్ని తెలుసుకొని మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు. దీంతో మిషన్ భగీరథ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించారు. మిషన్ భగీరథ పైప్ ద్వారా వచ్చే నీటిని పంట పొలానికి వినియోగించిన రైతుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



చందుర్తి, ప్రభాతవార్త.
మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులు వీధి పడ్డారని ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల ఆటో కార్మిక సంఘం మండల అధ్యక్షులు బత్తుల కమలాకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఆటో కార్మికులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఆటో కార్మికులకు నెలకు 15వేల రూపాయలు అందిస్తామని వాగ్దానం చేశారని, నేటికి ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా టో కాఖ్మికులకు నెలకు 15వేల రూపాయలు అందజేయాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందుకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా వేతనాలు లేని అంగన్‌వాడి సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:
గత మూడు నెలలుగా ప్రభుత్వం అంగన్‌వాడి ఉపాధ్యాయులకు సహాయకులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. చాలి చాలని వేతనాలతో జీవితం గడుపుతున్న వారికి ప్రతినెల గౌరవ వేతనం వస్తేనే, వారి ఇంట్లో పూట గడిచే పరిస్థితులు ఉన్నాయి. గత మూడు నెలలుగా అంగన్‌వాడి ఉపాధ్యాయులకు, సహాయకులకు వేతనాలు రాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నామని కన్నీటి పర్యంతం అయ్యారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీరికి వేతనాలను చెల్లించాలని కోరుతున్నారు.

## బదిలీపై వెళుతున్న ఎంపీడీవో వేణుగోపాల్‌రావుకు ఘన సన్మానం



జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండలం నుండి చొప్పదండికి బదిలీపై వెళుతున్న ఎంపీడీవో వేణుగోపాలరావును పంచాయతీ కార్యదర్శులు,ఎంపీపీ,జెడ్పిటిసి,స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాను మండలం కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాబోవు రోజుల్లో కూడా తను ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్‌రెడ్డి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,తహసీల్దార్ బషీరుద్దీన్,నూతన ఎంపీడీవో పద్మజ,ఎంపీవో కిరణ్,డిప్యూటీ తహసీల్దార్ అబూబకర్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఉపసర్పంచ్లు,ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు,కారోబార్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పాలకవర్గం మహిళా సేర్పు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండల కేంద్రంలో,వడ్కాపూర్ సిపిసీ లో ఎరువులు,పురుగు మందుల దుకాణాలను పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తనిఖీ చేశారు. యూరియాని మోతాదుకు మించి వాడటం వలన భూసారం తగ్గిపోయి పంట దిగుబడికి నష్టం వాటిల్లుతుందని వివరించారు. రసాయనిక ఎరువులని అధికంగా వాడడం రైతుకి వృథా ఖర్చుతోపాటు పంటకి నష్టం వాటిల్లుతుందని సూచించారు. పురుగు మందులు ఎరువులు లైసెన్స్ కలిగిన దుకాణాలు వద్ద కొనుగోలు చేయాలని దానికి సంబంధించిన రశీద్ భద్రపరుచుకోవాలని సూచించారు.



## యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన సదస్సు




జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున యూనియన్ బ్యాంక్‌లో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ మేనేజర్ దన్ను సురేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,యువజన ప్రమాద భీమా పాలసీల గురించి బ్యాంకు కొత్త లోన్స్ డిపాజిట్ పథకాల గురించి అటల్ పెన్షన్ యోజన ప్రభుత్వ పథకాలను సద్వినియోగంగా ఉపయోగించుకోవాలని యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. అలాగే గోల్డ్ లోను వ్యవసాయ రుణాలు యూనియన్ బ్యాంకులో తక్కువ వడ్డీతో రుణ సదుపాయం ఉన్నదని రైతుల దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్‌రెడ్డి,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,అబ్బాపూర్ మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం,బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై అన్ని గ్రామాల్లో గ్రామసభలు



ఎలిగేడు,ప్రభాతవార్త :
ఎలిగేడు మండలం అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చివరి రోజున గ్రామసభలు గ్రామ ప్రత్యేక అధికారులు, సెక్రెటరీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుల్తాన్‌పూర్ గ్రామంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వారం రోజులుగా చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపీవో అనిల్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఉత్తమ జాతీయ అవార్డు(కాయల్ప) ఎంపిక అయిన సుల్తాన్‌పూర్ పల్లె డాక్టర్స్‌ని సిబ్బంది ని అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.భాస్కర్ రావులతో పాలు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న యాప్‌పై చేనేత కార్మికులకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

**- మార్టిగేజీ, సెక్యూరిటీ లేకుండా ముద్ర రుణాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** చేనేత కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన టీ నేతన్న యాప్ గురించిన సంపూర్ణ అవగాహన నెత కార్మికులకు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో టి నేతన్న చేనేత, మరమగ్గల కార్మికులు, అనుబంధ కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత, పవర్లూమ్ కార్మికుల కొరకు ప్రభుత్వాం అందిస్తున్న వివిధ పథకాల రాయితీ కొరకు ఈ యాప్‌ను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఈ యాప్ గురించిన సంపూర్ణ సమాచారాన్ని అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని అన్నారు. చేనేత కార్మికుల ద్వారా తయారు చేబడిన టవల్స్, కర్టన్స్ వంటి వాటిని తీసుకురావాలని వాటి ఆధారంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల లో వినియోగించాల్సిందిగా సూచనలు ఇవ్వనున్నట్లు, అదేవిధంగా వాటి మార్కెటింగ్ కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఒకే విధమైన ఉత్పత్తులను కాకుండా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులలో మార్పులు తీసుకురావాలని ఆమె సూచించారు. మూలధన అవసరల కొరకు చేనేత ముద్ర లోన్స్ ద్వారా గరిష్టంగా 5 లక్షల రుణాన్ని 25 శాతం మార్జిన్ మని సబ్సిడీ, గరిష్టంగా 10వేల ఎంఒటి ఇవ్వడంతో పాటు ప్రగతి ఆధారంగా 6 నుండి 7 శాతం వరకు వడ్డీని రాయితిని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ఏ బ్యాంకు కూడా ముద్ర లోన్స్‌పై మార్టిగేజిని అడగవని ఎక్కడైనా ముద్ర లోన్స్‌పై మార్టికేజీ, సెక్యూరిటీ అడిగినట్లయితే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. టి నేతన్న యాప్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వి.అశోక్‌రావు, సహాయ సంచాలకులు ఎస్ఎస్ చరణ్,డిఎంఒ టెస్కో వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిఐసి కోర్కల్ చేనేత సహాకార సంఘం, రాంచంద్రం పిఐటి ఉటూరు చేనేత సహాకార సంఘం, చేనేత సహాకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపీఆర్ ప్రథమ చికిత్స కీలకం





**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపీఆర్ ప్రథమ చికిత్స కీలకం అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బందికి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ రోడ్డపై అకస్మాత్తుగా గుండె పోటు కారణంగా ప్రజలు మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి సమయాల్లో బాగా శిక్షణ పొందిన బ్లూ క్లో పెట్రో కార్ సిబ్బంది పోలీస్ అధికారుల ప్రాణాని రక్షంచడంలో సహాయపడడం జరుగుతుందని అన్నారు.గత సంవత్సరం జిల్లాలో ఉన్న సిబ్బందికి జిల్లాలో ఉన్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.మరోసారి జిలాల్లో పని చేస్తున్న సిబ్బదికి పెట్రో కార్,బ్లూ కోల్ట్ సిబ్బందికి మెడిలైఫ్,రెనే హస్పిటల్ వారి అధ్వర్యంలో రెండవ దశ శిక్షణ కార్యక్రమం ఏర్పటు చేయడం జరిగిందన్నారు.సిపిఆర్ ప్రథమ చికిత్స బెసిక్ లైఫ్ సపోర్ట్ గురించి తెలుసుకుంటే విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు మెడికల్ ఎమర్జెన్సి సంభవించినప్పుడు సాధ్యమెనంత వరకు వారి ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య,డిఎస్పి ఉదయ్ రెడ్డి డాక్టర్ కుమారస్వామి, దీక్షత్,వంశీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికులకు భద్రత లేకుండా వారి ప్రాణాలతో చెలగాటం






**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత లేకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, పని ప్రదేశాలలో రేటిఫైడ్ సేఫ్టీ అధికారి లేకుండా ప్లాంట్‌లో పనులు చేయించడం ఏంటని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు భద్రత లేకుండా ఇష్టానుసారంగా పనులు చేయిస్తూ కార్మికుల ప్రాణాలు పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, రేటిఫైడ్ సేఫ్టీ అధికారి లేని కారణంగానే గురువారం రోజు ఒక కార్మికుడు ప్రమాద బారీన పడ్డారని, ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు మండిపడ్డారు. కార్మికులకు ప్రమాదాలు జరిగిన ఏదైనా దురదృష్ట వశాత్తు ప్రాణ నష్టం జరిగిన దీనికి పూర్తి బాధ్యత సిఈవో అలోక్ సింగ్, సిజిఎంఓఅండ్ఎం రాజాన్నా వహించాలని, ఇలాంటి నిర్లక్ష్య, నియంత అధికారులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సిఈవో, సిజిఎం ఓఅండ్ఎంలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దినేష్ డిమాండ్ చేశారు.

## సీసీ కెమెరాల పనితీరును ప్రతి దినం పరిశీలించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - పోలీస్‌స్టేషన్ అకస్మీక తనిఖీ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నేరాల ఛేదన, నియంత్రణలో కీలకపాత్ర పోషించే సీసీ కెమెరాల పనితీరును ప్రతి దినం పరిశీలించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను అకస్మీకంగా తనిఖీ చేశారు. రిసెప్షన్‌లో ఏలాంటి ఫిర్యాదులు వస్తున్నాయో తెలుసుకోవడంతో పాటు పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ ప్రోగ్రాంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుని ఆహ్లాదకరమైన వాతావరణంను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకుని, పనిచేయని సీసీ కెమెరాలను వెంటనే మరమ్మత్తు చేయించాలని కోరారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు నిరంతరం తనిఖీలు, దాడులను కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు చెందిన సిబ్బంది సమస్యలు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నచో తన దృష్టికి తీసురావాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్‌రెడ్డి, సిఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రామ్మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకటేశ్వరునికి మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మంత్రి పొన్నం ప్రభాకట్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములు గురువారం బ్రహ్మోత్సవ ప్రారంభ కార్యక్రమాలకు మంత్రి ప్రభాకర్ అంకురార్పణ చేసారు. అనంతరం మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## 19న కలెక్టరేట్‌తోపాటు మంథని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 19న సోమవారం జిల్లా కలెక్టరేట్‌తోపాటు మంథని తహశీల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ సంబంధించి మంథని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో నిర్వేహించే ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఖోఖో క్రీడలో నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఖోఖో క్రీడలో తమ నైపున్యాన్ని పెంపొందించుకునేందుకు ఆసక్తి గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సుల్తానాబాద్ గ్రామంలో ఖేలో ఇండియా సెంటర్ (ఖోఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండలో గెల్లు మధూకర్ యాదవ్ అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుని ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖోఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి గల బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీతో గెల్లు మధూకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తంగళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ భూమి పూజా కార్యక్రమం

**- పాల్గొన్న ఎంపీ బండి సంజయ్, ఎంపిపి పడగల మానస, జడ్పిటిసి పుర్మాని మంజూల, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎంపిపి పడగల మానస, జడ్పిటిసి పుర్మాని మంజూల, సెస్ చైర్మన్ చిక్కాల రామారావులు హాజరయ్యారు. నూతనంగా నిర్మించబోయే ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి పది లక్షల రూపాయలు కేటాయించాలని ఎంపీ బండి సంజయ్‌కు ప్రెస్‌క్లబ్ సభ్యులు గతంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించిన ఎంపిపి పడగల మానస రాజు, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్యలకు, అలాగే జిల్లా పరిషత్ నుంచి బోరు, మోటార్‌కు నిధులను కేటాయించిన జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డిలకు ప్రెస్‌క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఆహ్వానం మేరకు భవన నిర్మాణ భూమి పూజా కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రెస్‌క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, జడ్పిటిసి పుర్మాని మంజూల, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు సిరిపాక ప్రణయ్, ప్రధాన కార్యదర్శి రంగు శ్యామ్, సహాయ కార్యదర్శి దుబ్బాక రాజు, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, అందే దేవేందర్, సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పుర్మాని రామ్ లింగారెడ్డి, మోర శ్రీకాంత్, అనిల్ రావు, బాలు, రెడ్డి శేఖర్, మధు, శ్రీనాథ రావు, పరుశ రాములు, దినేష్, సాగర్, సంతోష్, ప్రశాంత్, రాజేష్‌లతోపాటు అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.